http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 20 ఆగస్టు 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



### జెన్ జీపై మోదీ సర్కార్

# ఫోకస్

- ప్రతి రోజూ ఓ యూనివర్సిటీకి ఒక కేంద్ర మంత్రి!
- నీట్ పేపర్ లీక్ నిరసనల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం
- వన్ డే వన్ యూనివర్సిటీ పేరుతో సరికొత్త మాస్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌కు ప్లాన్
- యువత సవాళ్లు, ఆకాంక్షల్ని నేరుగా తెలుసుకోనున్న మోదీ ప్రభుత్వం



## మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోంది

- విద్యార్థుల భవిష్యత్తును మోదీ సర్కార్ నాశనం చేసింది
- యువత కోసం కొత్త రోడ్‌మ్యాప్ కావాలి
- మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు

# హస్తంలో లొల్లి



**రోజుకోరీతిన బహిర్గతమవుతున్న విభేదాలు**

- ఏకంగా సీఎం రేవంత్‌ను టార్గెట్ చేసిన మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్
- దీంతో మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ
- పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డికి వ్యతిరేకంగా పావులు కదుపుతున్న మురళీ వర్గం....
- వనపర్తిలో చిన్నారెడ్డి, మేఘారెడ్డి మధ్య తీవ్రమవుతున్న విభేదాలు
- తుంగతుర్తిలో ఎమ్మెల్యే వర్సెస్ స్థానిక నాయకత్వం
- పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని టార్గెట్ చేస్తున్న మునుగోడు, జడ్చర్ల ఎమ్మెల్యేలు
- గాంధీభవన్ మెట్లెక్కిన పాలకుర్తి, గజ్వేల్ పంచాయితీలు
- అసలు తమకు ప్రాధాన్యమే లేదంటున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు...
- ఉట్నూరులో ఇన్‌చార్జి మంత్రి ఎదుటే బాహాబాహీకి దిగిన రెండు వర్గాలు
- బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు వచ్చిన చోట్ల పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ పంచాయితీలు
- దాదాపు అన్ని జిల్లాల్లో పార్టీ నాయకుల మధ్య లొల్లి

హైదరాబాద్

అధికార కాంగ్రెస్ పార్టీలో విభేదాలు రోజుకో తీరుగా బహి ర్గతమవుతున్నాయి. మంత్రుల మధ్య సమన్వయ లేమి, తమ శాఖలో జరిగే అంశాలు తమకు తెలియకుండానే జరిగి పోతున్నాయనే అసంతృప్తి, ఒకరి శాఖపై మరో మంత్రి వ్యాఖ్యలు, ఎమ్మెల్యేలు వర్సెస్ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, పార్టీ ఇన్‌చార్జీలతో సమన్వయ లేమి, పార్టీ కేడర్‌తో ఎమ్మెల్యేల గిల్లి కజ్జాలు, పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ గొడవలు నిరంతరాయంగా వెలుగులోకి వస్తున్నాయి. వీటికి తోడు ఏకంగా పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని, అధిష్టానాన్ని వేలెత్తి చూపుతున్న ఘటనలు, నేరుగా వారికే సవాల్ విసిరే ప్రసంగాలు కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. తుంగతుర్తి, పాలకుర్తి, గజ్వేల్, మునుగోడు, - మిగతా3లో



## సరుకు రవాణాకు భారీ ఊతం

- రూ.9,450 కోట్లతో 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్
- బంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 410 కి.మీ. మేర అదనపు రైల్వే లైన్లు

## కొత్త వ్యూహంతో

# కమలం

- పార్టీ బలోపేతం, సంస్థాగత పునర్నిర్మాణం, నాయకత్వ సర్దుబాట్లు ఇవన్నీ ఒకే దిశలో
- నవంబర్ నుంచి పూర్తి ఫోకస్ వంటివి ముఖ్యమైన అంశాలుగా కొత్త వ్యూహంలో భాగం
- రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి, కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి పది మందితో కమిటీ ఏర్పాటు
- తెలంగాణలో బీజేపీ ఇంకా స్థిరమైన సామాజిక, ప్రాంతీయ బలాన్ని సాధించలేదన్న భావనతోనే ఈ కమిటీ పనిచేస్తుంది



హైదరాబాద్

తెలంగాణలో 2028 ఎన్నికల్లో అధికారం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో బీజేపీ అధిష్టానం కీలక వ్యూహాలకు పదును పెడుతోంది. పార్టీ బలోపేతం, సంస్థాగత పునర్నిర్మాణం, నాయకత్వ సర్దుబాట్లు ఇవన్నీ ఒకే దిశలో కదులుతున్నాయి. ఈ ప్రక్రియలో పది మందితో కమిటీ ఏర్పాటు, జాతీయ కార్యవర్గం నుంచి కొందరు నాయకులను తప్పించడం, నవంబర్ నుంచి పూర్తి ఫోకస్ వంటివి ముఖ్యమైన అంశాలుగా కొత్త వ్యూహంలో భాగంగా ఉన్నాయి. రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి, కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి పది మందితో కమిటీని ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయి నుంచి నాయకత్వ వరకు ఉన్న లోపాలను గుర్తించి, నిర్దిష్ట చర్యలు చేపట్టే దిశగా ఈ కమిటీ పని చేస్తుంది. తెలంగాణలో బీజేపీ ఇంకా స్థిరమైన సామాజిక, ప్రాంతీయ బలాన్ని సాధించలేదన్న భావనతోనే ఈ కమిటీ పనిచేస్తుంది బండి సంజయ్, - మిగతా3లో



## 2027 ఎన్నికలే లక్ష్యం

- బ్రాహ్మణులను ఆకట్టుకునే పనిలో మాయావతి!
- 2027 యూపీ ఎన్నికలే లక్ష్యంగా బీఎస్పీ వ్యూహరచన
- గతంలో అధికారం తెచ్చిపెట్టిన దళిత-బ్రాహ్మణ ఫార్ములాపై ఫోకస్
- కీలక నేత సతీశ్ చంద్ర మిశ్రాకు పెరిగిన బాధ్యతలు
- ఇటీవలి ఎన్నికల్లో ఘోర పరాభవం నుంచి కోలుకునే ప్రయత్నం

### రాష్ట్రం ఆదాయం కంటే

# అప్పుల్లోనే ఎక్కువ

- సొంత పన్ను ఆదాయం స్వల్పంగా పెరిగినా రెవెన్యూ వ్యయం 25.58 శాతం ఎగబాకింది
- 4 నెలల్లో రూ.33,729.98 కోట్ల నికర అప్పులు
- వార్షిక నిర్దేశిత రుణసమీకరణలో ఇది 57.70 %
- పెన్షన్ల భారం ఏకంగా 70.61 % పెరుగుదల
- బడ్జెట్ అంచనాలకు పొంతన లేకుండా నిర్వహణ
- జూలై నెల కాగ్ రిపోర్టులో ఆందోళనకర నిజాలు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఆదాయం పెరిగినప్పటికీ దానికి మించిన వేగంతో రెవెన్యూ వ్యయం, అప్పులపై ఆధారపడటం పెరిగిపోతున్నది. పన్ను ఆదాయం పెరుగుతున్నంత వేగంగా ప్రభుత్వ ఖర్చులు అదుపులోకి రాకపోవడం ఆర్థిక నిర్వహణలోని లోపాలను ఎత్తిచూపుతున్నది. కాంగ్రెస్ సర్కార్ నాలుగు నెలల్లో రూ.33,729.98 కోట్ల నికర అప్పులు చేసింది. వార్షిక నిర్దేశిత రుణసమీకరణలో ఇది 57.70 శాతం కావడం ఆందోళన కలిగిస్తున్నది. అదే సమయంలో ఆదాయం మాత్రం కేవలం రూ.59,642.62 కోట్ల (24.72 శాతం) మేరకు సమకూరింది. బుధవారం రాత్రి విడుదలైన జూలై నెల - మిగతా3లో



## పీఎం కేర్స్ నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేయాలి

- పీఎం కేర్స్ నిధులపై అభిజీత్ దీప్కే కీలక వ్యాఖ్యలు
- ఆ నిధులతో వెయ్యికి పైగా హైటెక్ మోడల్ స్కూళ్లు నిర్మించొచ్చన్న సీజేపీ వ్యవస్థాపకుడు
- కనీస సదుపాయాల కోసం దేశంలోని పిల్లలు ఎదురుచూస్తున్నారు

# జెన్ జీపై మోదీ సర్కార్ ఫోకస్

దేశంలోని యువతీయువకులను (జెన్ జీ)ని ఆకట్టుకునేందుకు, వారికి మరింత దగ్గరయ్యేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమాన్ని చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా దేశంలోని యూనివర్సిటీలకు ప్రతి రోజూ ఒక కేంద్ర మంత్రిని పంపించాలని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం యోచిస్తోంది. 'వన్ డే, వన్ యూనివర్సిటీ' పేరుతో చేపట్టనున్న ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులతో మంత్రులు నేరుగా మాట్లాడి, వారి అభిప్రాయాలు, సమస్యలు, దేశానికి సంబంధించిన వివిధ అంశాలపై వారి ఆలోచనలను తెలుసుకోనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా కేవలం ప్రభుత్వ పథకాల్ని ప్రచారం చేయడం మాత్రమే కాకుండా, యువత ఏమనుకుంటున్నారు?, వారి ప్రధాన సమస్యలు ఏంటి? దేశంలో జరుగుతున్న పరిణామాలపై వారి అభిప్రాయాలు ఎలా ఉన్నాయి? వంటి అంశాల్ని తెలుసుకోవడంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టనుంది. విద్యార్థులకు ముఖ్యంగా యువత కోసం అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవకాశాల్ని కూడా కేంద్ర మంత్రులు వివరించనున్నారు. విద్యార్థుల కోపాన్ని తగ్గించి, వారితో నేరుగా మాట్లాడేందుకే ఈ కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంపై చర్చ జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇటీవల దేశవ్యాప్తంగా నీట్ సహా ఇతర ప్రధాన ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం కలకలం రేపింది. తర్వాత దిల్లీలోని జంతర్ మంతర్ సహా అనేక ప్రాంతాల్లో విద్యార్థులు చేపట్టిన భారీ నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో కేంద్రం తాజా నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా జులై 20న ఆందోళన బాట పట్టిన విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్ తీవ్ర విమర్శలకు దారితీసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కూడా ప్రతిపక్షాలు ఈ అంశంపై నిరసనలు తెలిపాయి. ఈ వివాదాల నడుమ జులై 25న ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోనే యువతలో నెలకొన్న అసంతృప్తిని తొలగించి, వారిలో నమ్మకాన్ని కలిగించేందుకు కేంద్రం నేరుగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.



ఇంకా ఈ వన్ డే వన్ యూనివర్సిటీ ఇనిషియేటివ్‌ను సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇద్దరు మంత్రులకు కీలక బాధ్యతలు అప్పగించినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ- విశ్వవిద్యాలయాలు, ఇతర కేంద్ర మంత్రుల్ని సమన్వయం చేయనున్నారు. కేటాయించిన రోజున ఒక కేంద్ర మంత్రి వర్సిటీకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడతారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (ఖ+జ) లెక్కల ప్రకారం దేశంలో 57 కేంద్ర విశ్వవిద్యాలయాలు, 522 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు సహా మొత్తం 1300 కంటే ఎక్కువ యూనివర్సిటీలు ఉన్నాయి.

**యువతరంవైపే ప్రధాని దృష్టి**

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల యువతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. నిరసనల సమయంలో విద్యార్థులు, యువతను ఉద్దేశించి సోషల్ మీడియా ద్వారా పలుమార్లు సందేశాలు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ యువత కోసం పలు కొత్త కార్యక్రమాల్ని ప్రకటించారు. ఉచిత ఆన్‌లైన్ కోచింగ్, ఏఐ స్కిల్లింగ్ ప్రోగ్రామ్, క్రీడల్లో యువత ప్రతిభను గుర్తించే కార్యక్రమం వంటి అంశాల్ని ప్రస్తావించారు.

**కేంద్ర మంత్రుల సోషల్ మీడియా పనితీరుపైనా సమీక్ష**

ఇదే సమయంలో యువత, జెన్‌జీకి మరింత చేరువయ్యేందుకు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించుకోవాలని కేంద్ర మంత్రులకు ప్రభుత్వం సూచించింది. ప్రధాని అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో కేంద్ర మంత్రుల సోషల్ మీడియా పనితీరు, వారి పోస్టులకు వస్తున్న రీచ్‌పై చర్చ జరిగినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ రీచ్ ర్యాంకింగ్స్‌లో మోదీ అగ్రస్థానంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మంత్రుల సోషల్ మీడియా పోస్టులు ఎంత మందికి చేరుతున్నాయి, వాటి ద్వారా ఏ మేర ప్రజల్ని చేరుకోగలుగుతున్నారనే అంశాలపై సమావేశంలో సమీక్ష జరిగినట్లు సమాచారం. యువతకు ప్రభుత్వ సందేశాలు మరింత విస్తృతంగా చేరేలా మంత్రులు తమ సోషల్ మీడియా రీచ్ పెంచుకోవాలని కూడా సూచించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోంది

విద్యార్థులు, యువత భవిష్యత్తును గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేలా కాంగ్రెస్ సమగ్ర 'ఎడ్యుకేషన్ టు ఎంప్లాయ్‌మెంట్ రోడ్‌మ్యాప్' రూపొందించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. దిల్లీలని ఇందిరా భవన్?లో బుధవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం ప్రారంభ ప్రసంగం సందర్భంగా ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశంలో కొత్త పాఠశాలలు ప్రారంభం కావాల్సి ఉంది. అవి కాకపోగా, ఇటీవల సంవత్సరాల్లో సుమారు 94వేల పాఠశాలలు మూతపడ్డాయి. యువత భవిష్యత్తును మెరుగుపరిచే విధానాల స్థానంలో విద్యా రంగంలో ప్రైవేటీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రైవేటీకరణ పెరగడంతో ఉన్నత విద్య ఖరీదైనదిగా మారుతోంది. సాధారణ కుటుంబాలకు ఉన్నత విద్య అందుబాటులో లేకుండా పోతోంది. విద్యా సంస్థల్లో ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తుల ప్రాబల్యం పెరుగుతోంది. విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో సంస్థల స్వరూపాన్ని మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని ఖర్గే అన్నారు.

**'పేపర్ లీకులు నియామకాల జాప్యం'**

చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువతకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని ఖర్గే పేర్కొన్నారు. పేపర్ లీకులు, నియామక పరీక్షల్లో అక్రమాలు, ఉద్యోగ నియామకాల్లో జాప్యం కారణంగా నిరుద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా పేద, అణగారిన వర్గాలకు చెందిన విద్యార్థులే ఈ పరిణామాలతో ఎక్కువగా నష్టపోతున్నారని వ్యాఖ్యానించారు. యువతలో దేశవ్యాప్తంగా కనిపిస్తున్న ఆగ్రహం ఒక్కరోజులో పుట్టింది కాదని అన్నారు. వారి సమస్యలను వినడానికి ప్రభుత్వం ఎప్పుడూ తగినంత సమయం కేటాయించలేదని, సమస్యలను పరిష్కరించడానికి బదులుగా తాత్కాలిక చర్యలతో వాటిని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. దీంతో యువత రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. యువత సమస్యలను కాంగ్రెస్ తన రాజకీయ అజెండాలో చేర్చిందని ఖర్గే తెలిపారు. రాహుల్ గాంధీ ఛత్రోన్ కీ గూంజ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సమస్యలను జాతీయ స్థాయికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. పార్లమెంట్‌లోనూ విద్య, పరీక్షలకు సంబంధించిన సమస్యలపై సమగ్ర చర్చ జరగాలని కాంగ్రెస్ కోరిందన్నారు.



**రామాలయ విరాళాల అంశంపైనా ప్రశ్నలు**

ఈ సందర్భంగా అయోధ్య రామాలయానికి సంబంధించిన విరాళాలపై వచ్చిన ఆరోపణలను కూడా ఖర్గే ప్రస్తావించారు. విరాళాల నిధుల దుర్వినియోగం లేదా చోరీ జరిగిందన్న ఆరోపణలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రధాని ప్రజలకు సమాధానం చెప్పాలని, క్షమాపణ చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఆర్థిక అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**చైనా చొరబాట్లపైనా ప్రశ్నలు**

భారత్-చైనా సరిహద్దుల్లో చైనా చొరబాట్లకు సంబంధించిన వార్తలపైనా ఖర్గే స్పందించారు. జాతీయ భద్రతను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించకూడదని అన్నారు. అదే సమయంలో సరిహద్దుల పరిస్థితిపై ప్రజలు ప్రశ్నలు అడగకుండా జాతీయ భద్రత పేరుతో అడ్డుకోవడం కూడా సరికాదని వ్యాఖ్యానించారు. భారత సాయుధ దళాలపై తమకు అత్యంత గౌరవం ఉందని, అయితే సరిహద్దుల్లో వాస్తవ పరిస్థితి, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ప్రజలకు పారదర్శకంగా సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.

**రాజీవ్ గాంధీని గుర్తుచేసుకున్న ఖర్గే**


స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తవుతున్నప్పటికీ కీలక రంగాల్లో పరిస్థితులు మెరుగుపడటానికి బదులుగా దిగజారు తున్నాయని ఖర్గే వ్యాఖ్యానించారు. మతపరమైన ఉద్రిక్తతలు, రేవడి సంస్కృతి రాజకీయాల మధ్య విద్య, ఉపాధి అంశాలు తీవ్రంగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆరోపించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్న ఖర్గే, భారీ మెజారిటీతో ప్రభుత్వం నడిపినప్పటికీ రాజీవ్ గాంధీ యువతను తన విధానాల కేంద్రంగా ఉంచారని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత అందుబాటు ధరల్లో విద్యను విస్తరించేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలే పేదలు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక పురోగతికి మార్గం చూపాయని పేర్కొన్నారు.

**కీలక నేతల హాజరు**

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి ఖర్గే అధ్యక్షత వహించారు. మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్ సహా పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. సీనియర్ నాయకులు అంబికా సోని, ముకుల్ వాస్నిక్, పీ చిదంబరం తదితర అగ్రనేతలు కూడా పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

# ఏకంగా 600 మంది ఉద్యోగుల తొలగింపు

**న్యూఢిల్లీ :** ఔం డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ సంస్థలో తీసుకున్న చర్యలను మంత్రిత్వశాఖకు వివరించారు. పరీక్షల బృందాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించే చర్యల్లో భాగంగా సుమారు 600 మంది నిపుణులను తొలగించి, వారి స్థానంలో కొత్త నిపుణులను నియమించనున్నారు. ప్రశ్నపత్రాల్లో పొరపాట్లు, లోపాలు లేకుండా చూసేందుకు నాలుగు అంచెల తనిఖీ వ్యవస్థను తీసుకురానున్నారు. ఔంలో వచ్చే రెండు నుంచి మూడు వారాల్లో మరో 20-25 మంది అధికారులను నియమించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. భవిష్యత్‌లో మరిన్ని నియామకాలు చేపట్టే ప్రణాళికపైనా సమీక్ష నిర్వహించినట్లు పేర్కొంది. అంతేకాకుండా ఔం కార్యాలయాలను కొత్త భవనాలకు యుద్ధప్రాతిపదికన తరలించనున్నారు. కార్యాలయాల భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బందిని మోహరించనున్నారు. ప్రశ్నపత్రం లీకేజీ వివాదం, ఇటీవల యూజసీ నెట్ పరీక్షల్లో తలెత్తిన సమస్యలపై కేంద్ర విద్యాశాఖ తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు, పరీక్షల నిర్వహణలో పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తడంతో ఔంలో సంస్కరణలకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రల్హాద్ జోషి అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో పరీక్షల నిర్వహణకు అవసరమైన భద్రతా, మౌలిక సదుపాయాలను పటిష్టం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల నెట్ జూన్ 2026 పరీక్షలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ సబ్జెక్టుల్లో పరీక్షలను మళ్లీ నిర్వహించాలని ఔం ప్రకటించింది. ఈ మూడు ప్రశ్నపత్రాల్లో వాస్తవపరమైన తప్పులు, టైపింగ్ పొరపాట్లు, అనువాద లోపాలు పెద్ద సంఖ్యలో ఉన్నట్లు నిపుణుల కమిటీ గుర్తించింది. దీంతో అవి న్యాయమైన, లోపరహిత పరీక్ష ప్రమాణాలకు అనుగుణంగా లేవని కమిటీ తేల్చింది. పరీక్షల నిర్వహణలో లోపాలపై చర్యల్లో భాగంగా జూలైలోనే 47 మంది ఔం అధికారుల సేవలను ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగా మరో 600 మంది నిపుణులను తొలగించి కొత్త వారిని నియమించే ప్రక్రియ చేపట్టడంతో భారీ స్థాయిలో ప్రక్షాళన జరుగుతోంది. పరీక్షల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక చర్య చేపట్టింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అన్యాయ పద్ధతుల నివారణ) సవరణ బిల్లు-2026ను పార్లమెంట్ ఇటీవల ముగిసిన వర్షాకాల సమావేశాల్లో ఆమోదించింది. పేపర్ లీకేజీ కేసుల్లో కఠిన శిక్షలు, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, నిర్ణీత గడువులో విచారణ వంటి నిబంధనలను ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. పేపర్ లీకేజీ, నిరసన చేస్తున్న విద్యార్థులపై జూలై 20న జరిగిన పోలీసు చర్యల నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో తీవ్ర గందరగోళం నెలకొన్న తర్వాత ఈ బిల్లుకు ఆమోదం లభించింది. మొత్తంగా ఔంలో చేపడుతున్న తాజా సంస్కరణలు పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రత, ప్రశ్నపత్రాల నాణ్యతను పెంచడమే లక్ష్యంగా సాగుతున్నాయి.



## సరుకు రవాణాకు భారీ ఊతం

దేశంలో రవాణా మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ, రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన నాలుగు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. వీటి మొత్తం అంచనా వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. అదే సమయంలో బిహార్‌లోని ముజఫర్‌పూర్-సీతామఢి-సోన్బర్సా మార్గాన్ని నాలుగు లేన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేసేందుకు మరో రూ.3,590.73 కోట్ల ప్రాజెక్టుకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కొత్తగా ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టులతో భారత రైల్వే నెట్‌వర్క్‌లో సుమారు 410 కిలోమీటర్ల మేర అదనపు లైన్లు అందుబాటులోకి రానున్నాయి. 2030-31 నాటికి ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బంగాల్? ఖరగ్‌పూర్ నుంచి ఒడిశాలోని భద్రక్ (రాణీతాల్) వరకు 173 కి.మీ. మేర నాలుగో లైన్ నిర్మించనున్నారు. భద్రక్-హరిదాస్‌పూర్ మధ్య 75 కి.మీ. మేర మరో నాలుగో లైన్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని గుమ్మిడిపూండి నుంచి తమిళనాడులోని గూడూరు వరకు 90 కి.మీ. మేర మూడో, నాలుగో లైన్లను నిర్మించనున్నారు. ఒడిశాలోని కటక్ నుంచి పరదీప్ (బడబంధ) వరకు 72 కి.మీ. మేర మూడో, నాలుగో లైన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ నాలుగు ప్రాజెక్టులు బంగాల్, ఒడిశా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని ఎనిమిది జిల్లాలను కవర్ చేయనున్నాయి. సుమారు 6,448 గ్రామాలకు రైలు కనెక్టివిటీ మెరుగుపడనుంది. దాదాపు 60 లక్షల మంది ప్రజలు ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రయోజనం పొందుతారని కేంద్రం తెలిపింది.

**సరుకు రవాణాకు భారీ ఊతం**

ఈ మార్గాలు బొగ్గు, ఇనుప ఖనిజం, సిమెంట్, ఇనుము-ఉక్కు, కంటైనర్లు, ఆటోమొబైల్స్, ఆహార ధాన్యాల వంటి సరుకుల రవాణాకు కీలకమైనవి. లైన్ల విస్తరణతో ఏటా 76 మిలియన్ టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని కేంద్రం అంచనా వేసింది. పర్యాటక రంగానికీ ఈ ప్రాజెక్టులు ఉపయోగపడనున్నాయి. కుల్దిహా వన్యప్రాణి అభయారణ్యం, భితర్‌కణిక జాతీయ ఉద్యానవనం, చంద్రభాగ, తలసరి-ఉదయ్‌పూర్, చాందీపూర్ బీచ్, పులికాట్ సరస్సు, నెలపట్టు పక్షుల అభయారణ్యం, లలిత్‌గిరి తదితర పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు కనెక్టివిటీ మెరుగుపడనుంది. రైల్వే పర్యావరణహిత, ఇంధన సామర్థ్యం కలిగిన రవాణా మార్గమని కేంద్రం తెలిపింది. ఈ ప్రాజెక్టుల వల్ల ఏటా సుమారు 13 కోట్ల లీటర్ల చమురు దిగుమతి తగ్గడంతో పాటు 65 కోట్ల కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయని అంచనా వేసింది. ఇది సుమారు 2.60 కోట్ల చెట్లను నాటినంత ప్రయోజనంతో సమానమని పేర్కొంది.

**బిహార్‌లో ఎన్‌హెచ్-22 విస్తరణ**

ఇక బిహార్‌లో ముజఫర్‌పూర్-సీతామఢి-సోన్బర్సా మధ్య 82.578 కి.మీ. పొడవైన ఎన్‌హెచ్-22ను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్?ఏఎం)లో చేపట్టే ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.3,590.73 కోట్లు. ఈ రహదారి భారత్-నేపాల్ సరిహద్దులోని సోన్బర్సాను ముజఫర్‌పూర్‌లోని ఎన్‌హెచ్-27తో అనుసంధానించనుంది. దీంతో ముజఫర్‌పూర్, బరౌనీ వంటి ఆర్థిక కేంద్రాలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు గంగానది పరివాహక ప్రాంతంలోని సరుకు రవాణా కేంద్రాలకు అనుసంధానం బలోపేతం కానుంది. నేపాల్ సరిహద్దులోని భిఠామోర్ ల్యాండ్ పోర్టు ద్వారా ప్రయాణికులు, సరుకుల రాకపోకలకు కూడా ఈ రహదారి కీలకం కానుంది.

**ఏడు వంతెనలు- మూడు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు**

ప్రాజెక్టులో ఏడు ప్రధాన వంతెనలు, మూడు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, రెండు ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. వీటిలో బాగ్మతీ నదిపై 340 మీటర్ల పొడవైన ప్రధాన వంతెన కూడా ఉంది. ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు 1,170 మీటర్లు, 270 మీటర్ల పొడవైన రెండు ఫ్లైఓవర్లు నిర్మించనున్నారు. ముజఫర్‌పూర్, ముక్సుద్‌పూర్, రున్నీ సైద్‌పూర్, తుమ్మా, డుమ్రా, భూతాహీ, సోన్బర్సా వంటి జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించి.. సురక్షితమైన, వేగవంతమైన రాకపోకలకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని కేంద్రం తెలిపింది.

## పీఎం కేర్స్ నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేయాలి

పీఎం కేర్స్ నిధులపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు పీఎం కేర్స్ ఫండ్‌లోని నిధులను వినియోగించాలని డిమాండ్ చేశారు. తాను నిజంగానే కేర్ తీసుకుంటున్నానని ప్రధాని నరేంద్ర మోదీ నిరూపించుకోవాలని అన్నారు. పాఠశాలలకు వెళ్లేందుకు సరైన రోడ్లు, తరగతి గదుల్లో బెంచీలు, తాగునీరు వంటి కనీస సదుపాయాల కోసం దేశంలోని పిల్లలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పీఎం కేర్స్ ఫండ్‌లో వేల కోట్ల రూపాయలు ఉన్నప్పుడు వాటిని పాఠశాలల అభివృద్ధికి ఎందుకు ఉపయోగించకూడదని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'తాజా ఆడిట్ నివేదిక ప్రకారం, 2025 మార్చి 31 నాటికి పీఎం కేర్స్ ఫండ్? మొత్తం నిల్వ రూ.8,452 కోట్లుగా ఉంది. అంతకుముందు ఏడాది ఈ మొత్తం రూ.7,173 కోట్లుగా ఉంది. పాఠశాలలకు వెళ్లేందుకు సరైన రోడ్లు, తరగతి గదుల్లో బెంచీలు, తాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్త పాఠశాలల కోసం ఈ నిధులను ఎందుకు ఉపయోగించడం లేదు? ఒక మంచి మౌలిక వసతులతో కూడిన మోడల్ స్కూల్ నిర్మాణానికి సుమారు రూ.8 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తే, రూ.8,500 కోట్లతో వెయ్యికి పైగా హైటెక్ పాఠశాలలను నిర్మించే అవకాశం ఉంది. కానీ అలా జరగడం లేదు. ఇటువంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు' అని దీప్కే ప్రశ్నించారు.

**గ్రామీణ పాఠశాలల్లో దుస్థితి**

మహారాష్ట్రలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల తాను సందర్శించిన పాఠశాలల్లో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని దీప్కే ఆరోపించారు. కనీస సౌకర్యాలు ఎందుకు లేవని అధికారులను ప్రశ్నించగా, నిధుల కొరత ఉందని సమాధానం ఇచ్చారని తెలిపారు. ఒకవైపు పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు నిధులు లేవని అధికారులు చెబుతుండగా, మరోవైపు పీఎం కేర్స్ ఫండ్‌లో వేల కోట్ల రూపాయలు ఉన్నాయని ఆయన అన్నారు. ఆ నిధులను పిల్లల విద్య కోసం ఉపయోగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మరో పోస్ట్?లో గ్రామీణ పాఠశాలల దుస్థితిని చూపించేలా మురికిగా ఉన్న మరుగుదొడ్డి, శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం ఫొటోలను కూడా దీప్కే సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. పీఎం కేర్స్ నిధులను మంచి పనికి ఉపయోగించవచ్చు అంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీఎం కేర్స్ నిధులను ప్రజల కోసం, ముఖ్యంగా పేద పిల్లల విద్య, పాఠశాలల అభివృద్ధి కోసం ఉపయోగించాలని దీప్కే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. పిల్లలు మంచి పాఠశాలలు, మెరుగైన సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని, అందుబాటులో ఉన్న నిధులను వారి భవిష్యత్తు కోసం వినియోగించాలని అన్నారు. ప్రధాని నిజంగా పిల్లల గురించి పట్టించుకుంటున్నారని చూపించాలని వ్యాఖ్యానించారు. తాజా ఆడిట్ నివేదిక ప్రకారం, పీఎం కేర్స్ ఫండ్‌లోని మొత్తం రూ.8,452 కోట్లలో సుమారు రూ.7,846 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉన్నాయని, మరో రూ.605 కోట్లు సేవింగ్స్ బ్యాంక్ ఖాతాల్లో ఉన్నాయని వెల్లడైంది.

## 2027 ఎన్నికలే లక్ష్యం..

ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో పూర్వ వైభవాన్ని సంతరించుకునే దిశగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి తన వ్యూహాలకు పదును పెట్టారు. 2027 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, గతంలో 2007లో తనకు చారిత్రక విజయాన్ని అందించిన "దళిత-బ్రాహ్మణ" సామాజిక సమీకరణాన్ని ఆమె తిరిగి తెరపైకి తెస్తున్నారు. వరుస ఓటములతో కుదేలైన పార్టీని గట్టెక్కించేందుకు ఈ పాత ఫార్ములానే సరైన మార్గమని ఆమె విశ్వసిస్తున్నారు.

ఈ వ్యూహంలో భాగంగా, పార్టీలో కీలక నేత, తన అత్యంత సన్నిహితుడైన సతీశ్ చంద్ర మిశ్రాకు మాయావతి అదనపు బాధ్యతలు అప్పగించారు. బీఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయన, ఇకపై పార్టీకి సంబంధించిన లీగల్, మీడియా విభాగాలకు కూడా నేతృత్వం వహించనున్నారు. అలాగే, కేంద్రం ఎన్నికల సంఘానికి సంబంధించిన వ్యవహారాలను సైతం ఆయనే పర్యవేక్షిస్తారని మాయావతి ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో మిశ్రా పాత్ర అత్యంత కీలకం కానుందని ఆమె స్పష్టం చేశారు.

# హస్తంలో లొల్లి



-మొదటిపేజీ తరువాయి

జడ్చర్ల, వనపర్తి, ఎల్బీనగర్... ఇలా రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో ఏదో ఒక నియోజకవర్గంలో పార్టీ నేతల మధ్య విభేదాలు బయటపడుతూనే ఉన్నాయి. వీటిని పరిష్కరించడం, పార్టీ నేతలను సమన్వయం చేయడంలో రాష్ట్ర పార్టీ పక్షాన ఏం ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. పార్టీ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ల తర్వాత అసమ్మతి స్వరాలు క్రమంగా పెరుగుతున్నాయి. అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువని చెప్పుకునే గ్రాండ్ ఓల్డ్ పార్టీకి తెలంగాణలోని ప్రతి జిల్లాలో ఏదో నియోజకవర్గంలో తలనొప్పులు బహిరంగంగానే బయటపడుతున్నాయి. ఇప్పటికే పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ పేరుతో సతమతమవుతున్న కాంగ్రెస్‌లో తాజా గొడవలు మరింత చిచ్చు రేపుతున్నాయి. వనపర్తి అసెంబ్లీ పరిధిలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి మధ్య విభేదాలు తీవ్రతరమవుతున్నాయి. ఈ విషయంలో ఏకంగా చిన్నారెడ్డికి క్రమశిక్షణా కమిటీ నోటీసులు జారీ చేయాల్సి వచ్చింది. మరోవైపు తుంగతుర్తిలో ఎమ్మెల్యే వర్సెస్ స్థానిక నాయకత్వం పంచాయతీ ఇంకా సమసిపోలేదు. ఇప్పటికే పాలకుర్తి, గజ్వేల్ నియోజకవర్గాల్లోని అంతర్గత గొడవలతో ఫిర్యాదుల మీద ఫిర్యాదులు గాంధీభవన్‌కు చేరాయి. ఈ రెండు నియోజకవర్గాల్లోని నేతలతో పార్టీ క్రమశిక్షణా కమిటీ పలుమార్లు భేటీ అయి విచారణ జరిపింది. అయినా ఇక్కడి పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం.

### ఆదిలాబాద్‌లో బాహాబాహి

ఎల్బీనగర్ నియోజకవర్గంలో అయితే ఈశ్వరమ్మ యాదవ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి వర్గాలు ఏకంగా ఇళ్ల ముందు ఆందోళనల వరకు వెళ్లాయి. వీటితోపాటు ఇటీవల ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో జరిగిన జిల్లా పీఏసీ సమావేశంలో ఆదిలాబాద్ స్థానిక నేతలు బాహాబాహీకి దిగారు. దీంతో ఇరువర్గాలకు పీసీసీ షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సి వచ్చింది. మరోవైపు అసలు తమకు అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో ప్రాధాన్యతే లేదని ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు వాపోతున్నారు. బీజేపీ నేతలు చెప్పిన మాట వింటున్నారే తప్ప తమను పట్టించుకోవడం లేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు బహిరంగ వేదికపైనా వ్యాఖ్యానించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటికితోడు బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు వచ్చిన చోట్ల ఈ విభేదాలు నివురుగప్పిన నిప్పులా ఎప్పుడు అవకాశం ఉంటే అప్పుడు బయటపడుతున్నాయి.

ఇటీవల పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు నిరసనకు దిగారు. ఎమ్మెల్యేలు, పార్టీ నేతల మధ్య విభేదాలు ఇలా ఉంటే పార్టీ అధిష్టానం నియమించిన డీసీసీ అధ్యక్షుల్లో కొంత మందికి స్థానిక పార్టీ నాయకత్వం అసలు సహకరించడమే లేదు. ఇటీవల కాలంలో ముగ్గురు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన డీసీసీ అధ్యక్షులను మార్చాలనే నిర్ణయం తీసుకున్నారనే చర్చ కూడా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత చర్చకు దారితీస్తోంది. ఇప్పుడు తాజాగా తాజాగా మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు పార్టీ ధిక్కారం ఇటీవలి కాలంలో షరా మామూలే అయిపోయిందనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.

### సీఎంకు నేరుగా అసమ్మతి సెగ

కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి, అసంతృప్తి సహజమే అయినా ఇటీవలి కాలంలో సీఎం రేవంత్‌రెడ్డికి కూడా ఈ సెగ నేరుగానే తగులుతోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయన వైఖరిని ఖండిస్తూ, పాలనను వేలెత్తి చూపుతూ, ఆయన తీసుకుంటున్న నిర్ణయాలను తప్పుపడుతూ కొందరు పార్టీ నేతలు బహిరంగ వ్యాఖ్యలు చేస్తుండగా, మరికొందరు పార్టీలోనే అంతర్గతంగా చక్రం తిప్పుతూ రేవంత్‌కు చెక్ పెట్టే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సీఎం రేవంత్ టార్గెట్‌గానే మాట్లాడుతున్నారు. అధికారంలో ఉన్నవారు వేలకోట్లు సంపాదించుకుంటూ ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.5లక్షలు ఇవ్వడానికి సవాలక్ష నిబంధనలు పెడుతున్నారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి చేశారన్నది బహిరంగ రహస్యమేనని పార్టీ వర్గాలంటున్నాయి.

ఇక, తనకు తెలియకుండానే రైస్‌మిల్లులపై విజిలెన్స్ విచారణకు ఆదేశించడం గురించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంతర్గతంగా పావులు కదిపారని, అందులో భాగంగానే ఇటీవల ఢిల్లీలో జరిగిన పీసీసీ సమన్వయ కమిటీ సమావేశం జరిగిందనే చర్చ పార్టీలో జరుగుతోంది. మరోవైపు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యలు కూడా ఈ కోవలోనే చర్చనీయాంశమవుతున్నాయి. ఇది కాంగ్రెస్ పార్టీ వల్ల వచ్చిన ప్రభుత్వమని, కీలక నిర్ణయాల్లో పార్టీ జోక్యం ఉంటుందని స్పష్టం చేయడం ద్వారా రేవంత్‌కు చెక్ పెట్టే జాబితాలోకి ఆయన కూడా చేరారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కూడా అవకాశం దొరికినప్పుడల్లా ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే తాజాగా వరంగల్ జిల్లా మంత్రి కొండా సురేఖ కుమార్తె నేరుగా సీఎం పేరును ఉటంకిస్తూ ఆయనకే నేరుగా సవాల్ విసిరిన నేపథ్యంలో అసలు కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతోందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. పార్టీలో ఎవరికీ సరైన పట్టు లేదన్న చర్చ సాగుతోంది.

### మంత్రికి నోటీసులు

సుస్మితా పటేల్ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె తల్లి, దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండాసురేఖకు పీసీసీ క్రమశిక్షణకమిటీ నోటీసులు జారీ చేసింది. సుస్మిత వ్యాఖ్యలపై మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అదేవిధంగా మాజీ మంత్రి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి కూడా క్రమశిక్షణ నోటీసులు జారీ అయ్యాయి. ఇటీవల వనపర్తిలో చేసిన పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు, ఎమ్మెల్యే మేఘారెడ్డిపై అనుచిత ప్రసంగాల గురించి మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో పార్టీ ఆదేశించింది. ఎల్బీనగర్ నియోజకర్గంలో బీసీ మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్‌నుద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన పార్టీ నేత జక్కిడి ప్రభాకర్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పార్టీ క్రమశిక్షణ కమిటీ ప్రకటించడం గమనార్హం.

## కొత్త వ్యూహంతో కమలం



-మొదటిపేజీ తరువాయి

కె. లక్ష్మణ్, డీకే అరుణలను జాతీయ కార్యవర్గం నుంచి తప్పించడం కేవలం పరిపాలనా మార్పు కాదు. పార్టీ వర్గాల ప్రకారం ఇది తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించే వ్యూహంలో భాగం. జాతీయ స్థాయి బాధ్యతల నుంచి విముక్తి చేయడం ద్వారా వారిని రాష్ట్ర స్థాయి పనులపై పూర్తి శ్రద్ధ పెట్టే అవకాశం కల్పించింది. ఇది అంతర్గత సమతుల్యతను కాపాడుతూ, రాష్ట్ర కార్యాచరణను వేగవంతం చేసే ప్రయత్నంగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.నవంబర్ నుంచి తెలంగాణపై బీజేపీ పూర్తి దృష్టి పెట్టనుంది. ఈ సమయంలో రాష్ట్ర కమిటీలో బండి సంజయ్, ఈటల రాజేందర్‌లకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని సమాచారం. ఇది అనుభవజ్ఞులైన నాయకులను ముందుకు తీసుకువచ్చి, సంస్థాగతంగా, రాజకీయంగా బలమైన బృందాన్ని తయారు చేస్తుంది. 2023 ఎన్నికల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, మరింత సమన్వయంతో కార్యాచరణ సాగించాలన్న ప్రణాళికతో ముందుకెళ్తోంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర, బీజేపీ మూడో స్థానంలో ఉంది.

2028 ఎన్నికల నాటికి త్రిముఖ పోరులు బిజెపిని ముందు నిలిపేలా అధిష్టానం వ్యూహాత్మకంగా పావులు కలుగుతుంది. బీజేపీకి ఇంకా విస్తృత సామాజిక బేస్, స్థిరమైన నాయకత్వం, స్థానిక సమస్యలపై స్పష్టమైన ప్రత్యామ్నాయం అవసరం. 10 మెన్ కమిటీ, నాయకత్వ సర్దుబాట్లు, నవంబర్ నుంచి పూర్తి ఫోకస్.. ఇవన్నీ దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా కనిపిస్తున్నాయి. 2028 లక్ష్యం చాలా దూరంగా ఉన్నప్పటికీ, ఇప్పటి నుంచే సంస్థాగత పునాదులు వేయాలనేది అధిష్టానం ఆలోచన.బీజేపీ తెలంగాణలో కేవలం ప్రతిపక్ష పాత్రకే పరిమితం కాకుండా, అధికార పార్టీగా మార్చాలని స్పష్టమైన లక్ష్యంతో అధినాయకత్వం చర్యలు చేపట్టింది. ఎందుకు అవసరమైన వ్యూహాలతో ముందుకు కదులుతోంది. ఈ వ్యూహాలు ఎంతవరకు విజయవంతమవుతాయో రాబోయే రోజుల్లో స్పష్టత వస్తుంది.

## రూ.వందలోపే ఒక్కరోజులో చుట్టి రావొచ్చు!



దైనందిన జీవితంలో రొటీన్‌కు భిన్నంగా వీకెండ్స్‌లో ఎక్కడికైనా వెళ్లాలని అనుకుంటున్నారా? ఎక్కువ ప్రయాస పడకుండా, తక్కువ ఖర్చుతోనే ప్రయాణం చేస్తూ కొత్త ప్రదేశాలను చూడాలని కోరుకుంటున్నారా? అయితే మీ బైక్‌లు, కార్లను పక్కన పెట్టాల్సిందే! మన రైల్వే వ్యవస్థను ఉపాయంగా వినియోగించుకోగలిగితే రాష్ట్ర నలుమూలల్లోని ప్రకృతి అందాలు, చారిత్రక కోటలు, పర్యాటక ఆకర్షణలను తక్కువ ఖర్చుతోనే త్వరగా సందర్శించవచ్చు.

### రూ.వందతోనే వెళ్లి రావొచ్చు!

వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని ఆధ్యాత్మిక, చారిత్రక వారసత్వ కట్టడాలను వీక్షించి ఒకేరోజు విభిన్న అనుభూతులు పొందొచ్చు. ఇక్కడికి వెళ్లడానికి సికింద్రాబాద్ నుంచి కాజీపేట లేదా వరంగల్‌కు వెళ్లే ట్రైన్ టికెట్ ధర రూ.50 కంటే తక్కువగానే ఉంటుంది. ప్రయాణానికి సుమారు రెండున్నర గంటల సమయం పడుతుంది. ఉదయం వేళల్లో కృష్ణా ఎక్స్‌ప్రెస్, శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులో ఉన్నాయి. అక్కడికి చేరుకున్నాక ఆటో, క్యాబుల ద్వారా హనుమకొండలోని వేయి స్తంభాల గుడి, భద్రకాళి ఆలయం, వరంగల్ ఖిల్లాను సందర్శించవచ్చు. విశాఖపట్నం, విజయవాడ నుంచి హైదరాబాద్?కు వచ్చే రైళ్లు ప్రతి గంటకూ అందుబాటులో ఉంటాయి. దీంతో రాత్రి వేళల్లో తిరుగు ప్రయాణం చేయడానికి కూడా సులభమవుతుంది.

### ట్రెక్కింగ్, ఫొటోగ్రఫీకి కేరాఫ్

హైదరాబాద్‌కు సమీపంలో, తక్కువ ఖర్చుతో సాహసోపేతమైన ట్రెక్కింగ్ ఎక్స్ పీరియన్స్ చేయాలనుకునే యువతకు భువనగిరి ఒక అద్భుతమైన ఎంపిక. సికింద్రాబాద్ జంక్షన్ నుంచి భువనగిరి స్టేషన్‌కు కేవలం 45 కిలోమీటర్లు దూరం మాత్రమే. జనరల్ క్లాస్ టికెట్ ధర రూ.30 నుంచి రూ.45 మధ్య ఉంటుంది. ప్రయాణానికి కేవలం 35 నుంచి 45 నిమిషాలు పడుతుంది. ఉదయాన్నే కృష్ణా ఎక్స్‌ప్రెస్ లేదా ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లొచ్చు. భువనగిరి రైల్వే స్టేషన్‌లో దిగిన తర్వాత కోట బేస్? కేవలం ఒక కిలోమీటర్ దూరంలోనే ఉంటుంది. 300 అడుగుల ఎత్తు ఉండే ఈ భారీ ఏకశిలా కొండను ఎక్కడం ఒక అద్భుతమైన అనుభూతినిస్తుంది. కొండ పైనుంచి కనిపించే దృశ్యాలు, చుట్టూ ఉన్న పచ్చదనం, నిజాం కాలం నాటి కోటలు, రాతి గోడలు ఫొటోగ్రఫీకి కేరాఫ్? అడ్రస్?గా నిలుస్తున్నాయి. తిరుగు ప్రయాణంలో గోల్కొండ ఎక్స్‌ప్రెస్ లేదా లోకల్ మెమూ ట్రైన్?లో సాయంత్రం కల్లా హైదరాబాద్ చేరుకోవచ్చు.

### బిద్రీవేర్ వస్తువులు ప్రత్యేక ఆకర్షణ

నాంపల్లి లేదా సికింద్రాబాద్ నుంచి బీదర్‌కు టికెట్ ధర రూ.50లోపే ఉంటుంది. ప్రయాణానికి సుమారు 3.15 గంటల సమయం పడుతుంది. ఉదయాన్నే నాంపల్లి నుంచి మచిలీపట్నం-బీదర్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉంటుంది. బీదర్ రైల్వే స్టేషన్ నుంచి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో బహమనీ సుల్తానుల కాలం నాటి బీదర్ కోట, రంగీన్ మహల్?ను సందర్శించవచ్చు. ఈ కోట నిర్మాణ శైలి, భారీ ఫిరంగులు ఆనాటి వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తాయి. ఇక్కడ సంప్రదాయ 'బిద్రీవేర్' లోహపు హస్తకళా వస్తువులు కొనుగోలు చేయడం ఓ స్పెషల్ అట్రాక్షన్. తిరుగు ప్రయాణం కోసం సాయంత్రం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉంటుంది.

రూ.40తో వికారాబాద్ చేరుకోవచ్చు

సికింద్రాబాద్ లేదా నాంపల్లి స్టేషన్ల నుంచి వికారాబాద్ జంక్షన్‌కు జనరల్? టికెట్ ధర కేవలం రూ.40 మాత్రమే. గంటన్నరలో అక్కడికి చేరుకోవచ్చు. శంకరపల్లి, గొల్లగూడ మీదుగా రైలు వెళ్తున్నప్పుడు కిటికీ పక్కన కూర్చున్న ప్రయాణికులకు చల్లని గాలులు, పచ్చని పొలాలు, చెట్లతో ప్రకృతి సోయగాలు స్వాగతం పలుకుతాయి. వికారాబాద్ జంక్షన్‌లో దిగిన తర్వాత స్థానిక ఆటోలు లేదా ఆర్టీసీ బస్సుల ద్వారా కేవలం 15 నిమిషాల్లో అనంతగిరి కొండలను చేరుకోవచ్చు.

### ప్రతి గంటకో రైలు వెళ్తుంది

అనంతగిరి కొండలపై ఉన్న అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రశాంతమైన వాతావరణంలో గడపవచ్చు. అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్, కోట్‌పల్లి రిజర్వాయర్‌లో కయాకింగ్ చేయడం ఇక్కడి అదనపు ఆకర్షణలు. ఉదయం వేళ సికింద్రాబాద్ స్టేషన్ నుంచి పల్నాడు ఎక్స్‌ప్రెస్, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉంటాయి. వీటితో పాటు మధ్యాహ్నం వరకు ప్రతి గంటకు ప్యాసింజర్, ఇంటర్‌సిటీ రైళు నడుస్తాయి. తిరుగు ప్రయాణం కోసం సాయంత్రం వేళలో కృష్ణా ఎక్స్‌ప్రెస్, మన్మాడ్ ఎక్స్‌ప్రెస్, స్థానిక ప్యాసింజర్ రైళ్లు అందుబాటులో ఉంటాయి.

# రాష్ట్రం ఆదాయం కంటే అప్పుల్లోనే ఎక్కువ



-మొదటిపేజీ తరువాయి

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.58,458.71 కోట్ల మేర అప్పులు సేకరించాలని వార్షిక బడ్జెట్‌లో అంచనా వేసింది. ప్రభుత్వం జూలై నాటికి రూ.33,729.98 కోట్ల రుణాలను సేకరించింది. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలలు ఏప్రిల్ నుంచి జూలై వరకు వచ్చిన గణాంకాలను గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే.. ప్రభుత్వ ఖజానాపై పెరుగుతున్న ఒత్తిడిని సూచిస్తున్నది. 2026-27 ఏప్రిల్-జూలై మధ్య రాష్ట్రానికి రూ.59,642.62 కోట్ల రెవెన్యూ రాబడి వచ్చింది. నిరుడు ఇదే నాలుగు నెలల్లో వివిధ రాబడి విభాగాల నెలవారీ గణాంకాల మొత్తం సుమారు రూ.50,270.25 కోట్లు. అంటే ఈ ఏడాది రెవెన్యూ రాబడిలో దాదాపు రూ.9,372.37 కోట్ల (18.64 శాతం) పెరుగుదల నమోదైంది. అదే సమయంలో రెవెన్యూ వ్యయం రూ.78,909.45 కోట్లకు చేరింది. గత ఏడాది ఏప్రిల్ -జూలైలో ఇదే వ్యయం సుమారు రూ.62,835.02 కోట్లు. అంటే ఖర్చు రూ.16,074.43 కోట్లు, 25.58 శాతం పెరిగింది. ఆదాయం 18.64 శాతం ఉంటే, ఖర్చు మాత్రం 25.58 శాతం ఉండటం ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ లోపాన్ని ఎత్తిచూపుతున్నది.

### పన్నుల ద్వారా రూ.53 వేల కోట్లు

ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరు పన్నులే. జూలై వరకు పన్ను ఆదాయం రూ.53,004.40 కోట్లు. నిరుడు ఏప్రిల్-జూలైలో ఈ మొత్తం సుమారు రూ.48,145.57 కోట్లు. అంటే రూ.4,858.83 కోట్ల మేర, 10.09 శాతం పెరిగింది. అంటే పన్నుల వసూళ్లలో పెద్దగా క్షీణత లేకపోయినా.. ఆ డబ్బు ఎకడికి వెళ్తున్నది అన్నదే ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. పన్నేతర ఆదాయం ఈ ఏడాది జూలై వరకు రూ.4,274.55 కోట్లు. నిరుడు ఏప్రిల్ -జూలై నెలవారీ మొత్తాలు కలిపితే కేవలం రూ.1,334.21 కోట్లు. అంటే ఒక ఏడాదిలో రూ.2,940.34 కోట్ల మేర, ఏకంగా 220.38 శాతం పెరుగుదల నమోదైంది. గ్రాంట్లు, కాంట్రిబ్యూషన్లూ రూ.2,363.67 కోట్లకు చేరాయి. నిరుడు ఇదే కాలంలో సుమారు రూ.790.47 కోట్లతో పోలిస్తే దాదాపు 199 శాతం పెరుగుదల. అయినా ఖర్చుల వేగం పెరుగుదల కారణంగా ఖజానా ఒత్తిడి తగ్గలేదు.

### అప్పులపై ఆధారం

జూలై నాటికి అప్పులు, ఇతర లయబిలిటీస్ (నికర) రూ.33,729.98 కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది ఏప్రిల్ -జూలైలో ఇదే నాలుగు నెలల నెలవారీ మొత్తాలు సుమారు రూ.24,669.86 కోట్లు. అంటే నికర అప్పుల భారం రూ.9,060.12 కోట్లు, 36.73 శాతం పెరిగింది. బడ్జెట్‌లో 2026-27 ఏడాదికి నికర అప్పులు, ఇతర బాధ్యతల అంచనా రూ.58,458.71 కోట్లు కాగా.. కేవలం నాలుగు నెలల్లోనే 57.70 శాతానికి చేరాయి. ఏడాదిలో నాలుగు నెలలే పూర్తయ్యాయి. ఇంకా ఎనిమిది నెలలు మిగిలి ఉండగానే అప్పులు 60 శాతానికి చేరాయి. ఇది ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికపై అవగాహన లేదని స్పష్టంగా తెలియజేస్తున్నది.

### రెవెన్యూ లోటు రూ.19,266.83 కోట్లు

జూలై వరకు రాష్ట్ర రెవెన్యూ రాబడి రూ.59,642.62 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం రూ.78,909.45 కోట్లుగా నమోదైంది. దీంతో తొలి నాలుగు నెలల్లోనే రూ.19,266.83 కోట్ల రెవెన్యూ లోటు నమోదైంది. 2026-27 మొత్తం బడ్జెట్‌లో రెవెన్యూ మిగులు రూ.6,857.76 కోట్లు ఉంటుందని అంచనా వేయగా.. నాలుగు నెలల్లోనే దానికి పూర్తి భిన్నంగా రూ.19,266.83 కోట్ల లోటు నమోదవడం ఆందోళనకరం. వ్యయ విభాగంలో అత్యంత గమనార్హమైన అంశం పెన్షన్ల ఖర్చు. జూలై వరకు పెన్షన్లపై రూ.10,492.35 కోట్లు ఖర్చయ్యాయి. నిరుడు ఏప్రిల్ -జూలైలో ఇదే ఖర్చు సుమారు రూ.6,149.96 కోట్లు. అంటే కేవలం ఏడాదిలో రూ.4,342.39 కోట్ల పెరుగుదల.. 70.61 శాతం ఎగబాకింది. మొత్తం ఏడాది పెన్షన్ బడ్జెట్ రూ.14,736.56 కోట్లు కాగా.. 4నెలల్లోనే 71.20 శాతం ఖర్చయింది. జీతాల ఖర్చూ పెరుగుతున్నది. సిబ్బంది జీతాలు, వేతనాలపై జూలై వరకు రూ.17,874.35 కోట్లు ఖర్చయ్యాయి. నిరుడు ఇదే కాలంలో రూ.15,961.63 కోట్లు. అంటే రూ.1,912.72 కోట్లు, 11.98 శాతం పెరుగుదల నమోదైంది. 2026-27 బడ్జెట్‌లో జీతాల కోసం రూ.48,358.21 కోట్లు కేటాయించగా.. నాలుగు నెలల్లో 36.96 శాతం ఇప్పటికే ఖర్చయింది.

### ఫిసల్ లోటు రూ.33,729.98 కోట్లు

జూలై వరకు మొత్తం రాబడులు రూ.93,388.05 కోట్లు. ఇందులో రెవెన్యూ రాబడితోపాటు మూలధన రాబడులు, ముఖ్యంగా అప్పులు కీలక పాత్ర పోషించాయి. మొత్తం వ్యయం రూ.88,182.10 కోట్లుగా నమోదైంది. అదనంగా రుణాలు, అడ్వాన్సుల పంపిణీ రూ.5,205.95 కోట్లు. ఫలితంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో రెవెన్యూ లోటు రూ.19,266.83 కోట్లు, ఫిసల్ లోటు రూ.33,729.98 కోట్లు, ప్రాథమిక లోటు రూ.23,197.62 కోట్లుగా నమోదయ్యాయి. ప్రభుత్వ ఆదాయం పెరిగిందని చెప్పుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ.. ఆదాయం కంటే వేగంగా వ్యయం పెరుగుతున్నది. పనుల ద్వారా వచ్చే ఆదాయం 10 శాతం పెరిగితే, రెవెన్యూ వ్యయం 25.58 శాతం పెరిగింది. నికర అప్పులు 36.73 శాతం పెరిగాయి. పెన్షన్ల భారం ఏకంగా 70.61 శాతం పెరిగింది. ఏడాది బడ్జెట్‌తో పోలిస్తే నాలుగు నెలల్లోనే అప్పులకు 57.70 శాతం, పెన్షన్లకు 71.20 శాతం, సబ్సిడీలకు 43.47 శాతం కేటాయింపులు వినియోగమయ్యాయి. ప్రభుత్వం ఇకపై ఎంత ఆదాయం వచ్చింది అన్నదానికే పరిమితం కాకుండా.. అందులో ఎంత శాతం అప్పుల ద్వారా వచ్చింది? ఎంత మొత్తం ఉత్పాదక ఆస్తుల సృష్టికి వెళ్తున్నది? ఎంత మొత్తం జీతాలు, పెన్షన్లు, వడ్డీలు, సబ్సిడీలకే కరిగిపోతున్నది? అనే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఉన్నదని ఆర్థిక నిపుణులు కోరుతున్నారు.

**కాగ్ గణాంకాల ప్రకారం..జూలై నాటికి రాష్ట్ర ఆదాయ వ్యయాలు (రూ.కోట్లలో) శాతం**

రెవెన్యూ రాబడి: 59,642.62 24.72
పన్ను రాబడి: 53,004.40 29.22
పన్నేతర ఆదాయం: 4,274.55 11.96
కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు: 2,363.67 9.78
ఓపెన్ మార్కెట్ రుణాలు: 33,729.98 57.70
మొత్తం రాబడులు: 93,388.05 31.00
రెవెన్యూ వ్యయం: 78,909.45 33.66
మూలధన వ్యయం: 9,272.65 19.62
రెవెన్యూ లోటు:-19266.83 -280.95
ద్రవ్యలోటు: -33729.98 57.70

## సంపాదకీయం

# ఉరికి బదులు ఇంజెక్షన్...

భారతదేశంలో మరణశిక్ష అమలు విధానంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు చెప్పింది. భారతదేశంలో మరణశిక్ష అమలు విధానంపై మరోసారి కీలక చర్చ తెరపైకి వచ్చింది. ఉరిశిక్షకు బదులుగా తక్కువ బాధాకరమైన, మరింత మానవీయమైన పద్ధతిని అమలు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ వ్యవహారంలో తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వం, నిపుణుల పరిశీలన, న్యాయస్థానం ముందున్న రాజ్యాంగపరమైన ప్రశ్నలపై ఆధారపడనుంది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని విచారిస్తోంది. న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రస్తుతం అమల్లో ఉన్న ఉరిశిక్ష విధానాన్ని సవాల్ చేశారు. ఉరి ద్వారా మరణశిక్ష అమలు చేయడం క్రూరమైన, అమానవీయమైన పద్ధతిగా మారే అవకాశం ఉందని ఆయన వాదించారు. మరణశిక్ష విధించిన వ్యక్తికి కూడా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించే గౌరవంతో జీవించే హక్కు, దానికి అనుబంధంగా గౌరవప్రదమైన ప్రక్రియకు సంబంధించిన హక్కులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పిటిషనర్ ప్రధానంగా ఉరిశిక్షకు ప్రత్యామ్నాయంగా ప్రాణాంతక ఇంజెక్షన్ వంటి పద్ధతులను పరిశీలించాలని కోరారు. అంతేకాకుండా కాల్చివేత, విద్యుదాఘాతం, గ్యాస్ ఛాంబర్ వంటి ఇతర పద్ధతులను కూడా తన పిటిషన్‌లో ప్రస్తావించారు. అయితే ఏ పద్ధతి నిజంగా తక్కువ బాధాకరమైనది, మానవీయమైనది అనే విషయాన్ని శాస్త్రీయ ఆధారాలతో పరిశీలించాల్సిన అవసరం ఉందని వాదించారు. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యామ్నాయ పద్ధతుల అంశాన్ని పూర్తిగా పక్కన పెట్టలేదు. గత విచారణల్లో నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, మరణశిక్ష అమలు కోసం ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నట్లు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. వైద్య, న్యాయ రంగాలకు చెందిన నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకునే ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది. 2026 జనవరి 22న జరిగిన విచారణలో సుప్రీంకోర్టు వెంటనే తుది తీర్పు ఇవ్వకుండా ఆదేశాలను రిజర్వ్ చేసింది. పిటిషనర్, కేంద్ర ప్రభుత్వం తమ లిఖితపూర్వక వాదనలు సమర్పించేందుకు మూడు వారాల సమయం ఇచ్చింది. ఇదిలా ఉండగా, ప్రస్తుత చట్టపరమైన వ్యవస్థలో మరణశిక్ష అమలు విధానం ఉరిశిక్షగానే కొనసాగుతోంది. పాత అతీఖఅలోని సెక్షన్ 354(5)కు సమానమైన నిబంధన ప్రస్తుతం భారతీయ నాగరిక్ సురక్షా సంహిత లోని సెక్షన్ 393(5)లో ఉంది. మరణశిక్ష విధించిన వ్యక్తిని ఉరి ద్వారా మరణించే వరకు శిక్ష అమలు చేయాలని ఈ నిబంధన పేర్కొంటుంది. ఉరిశిక్ష రాజ్యాంగబద్ధతపై గతంలోనూ సుప్రీంకోర్టు పరిశీలన జరిపింది. 1983లో 'దీనా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో ఉరి ద్వారా మరణశిక్ష అమలు చేయడం రాజ్యాంగబద్ధమేనని కోర్టు తీర్పు ఇచ్చింది. ఇప్పుడు పిటిషనర్ మాత్రం మారిన శాస్త్రీయ ప్రమాణాలు, మానవ హక్కుల దృక్పథం, గౌరవంతో కూడిన జీవితం అనే రాజ్యాంగ భావనల నేపథ్యంలో ఈ అంశాన్ని మరోసారి పరిశీలించాల్సిన అవసరం ఉందని వాదిస్తున్నారు. అయితే ప్రత్యామ్నాయ పద్ధతిని అమలు చేయడం అంత సులభమైన నిర్ణయం కాదు. ఏ విధానం తక్కువ బాధాకరమైనది? దాన్ని శాస్త్రీయంగా ఎలా నిర్ధారించాలి? వైద్య నిపుణుల పాత్ర ఎంతవరకు ఉండాలి? మరణశిక్ష విధించిన వ్యక్తికి అమలు పద్ధతిని ఎంచుకునే అవకాశం ఇవ్వాలా? వంటి అనేక ప్రశ్నలకు సమాధానం అవసరం. అందుకే ఈ కేసు కేవలం ఉరిశిక్షకు ప్రత్యామ్నాయం గురించిన వివాదంగా కాకుండా, మరణశిక్షను ఒక రాష్ట్రం ఎలా అమలు చేయాలి? శిక్ష అమలులోనూ మానవ గౌరవానికి స్థానం ఉందా? అనే కీలక రాజ్యాంగ ప్రశ్నగా మారింది. ప్రస్తుతం ఉరిశిక్షకు ప్రత్యామ్నాయ పద్ధతిని సుప్రీంకోర్టు అధికారికంగా ఆమోదించిందని చెప్పడం సరికాదు. కేంద్రం పరిశీలన, నిపుణుల అభిప్రాయాలు, పిటిషనర్ వాదనలు, రాజ్యాంగపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం ఈ వ్యవహారంలో తుది నిర్ణయం వెలువడాల్సి ఉంది. ఉరి తీయడానికి బదులుగా ప్రాణాలు తీసేందుకు తక్కువ నొప్పిని కలిగించే ప్రత్యామ్నాయ పద్ధతులను అమలు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. దేశంలో ఉరిశిక్ష అమలు విధానం యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. ఉరితీయడం అనేది చాలా బాధాకరమైన, అమానవీయమైన పద్ధతి అని పిటిషనర్, న్యాయవాది రిషి మల్హోత్రా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఉరిశిక్ష అమలు చేసిన తర్వాత మరణించినట్లు ప్రకటించే మొత్తం ప్రక్రియకు 40 నిమిషాలకు పైగా పడుతుందని, అదే ప్రాణాంతక ఇంజెక్షన్ ఇవ్వడం లేదా కాల్చి చంపడం లాంటి పద్ధతుల ద్వారా ఐదు నిమిషాల్లోనే ప్రక్రియ పూర్తవుతుందని ఆయన వివరించారు భవిష్యత్తులో శాస్త్రీయ, వైద్యపరమైన బలమైన ఆధారాలు లభిస్తే ఈ అంశాన్ని మరోసారి పరిశీలించే అవకాశం ఉందని తెలిపింది. ఉరిశిక్ష అమలులో ఉన్న ఇతర ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కావాలనుకుంటే ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసుకోవచ్చని సూచించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి స్పందిస్తూ, ప్రత్యామ్నాయ పద్ధతులను పరిశీలించడానికి ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు కోర్టుకు తెలిపారు. కాగా 2025 అక్టోబర్ 15న జరిగిన విచారణలో పాత పద్ధతిని మార్చడానికి కేంద్రం సుముఖంగా లేకపోవడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. దోషులకు ఉరి లేదా ఇంజెక్షన్ విధానాల్లో ఒకదాన్ని ఎంచుకునే ఆప్షన్ ఇవ్వాలన్న ప్రతిపాదన ఆచరణాత్మకంగా సాధ్యం కాదని కేంద్రం అఫిడవిట్‌లో పేర్కొంది. దీనిపై స్పందించిన కోర్టు, కాలంతో పాటు విషయాలు మారుతున్నాయని, పాత పద్ధతిని మార్చుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడమే అసలు సమస్య అని వ్యాఖ్యానించింది. ఈ కేసుకు సంబంధించి జనవరి 22నే విచారణ పూర్తి చేసిన సుప్రీంకోర్టు తాజాగా తన తీర్పును వెలువరించింది.

# దారికొచ్చిన జార్ఖండ్!

కేంద్ర విద్యామంత్రి రాజీనామా కోరుతూ వినూత్న తరహా నిరసనలతో, నిరాహార దీక్షలతో ఢిల్లీ జంతర్ మంతర్‌లో ఊహించని విజయం సాధించిన జెన్ జీ... రాంచీలో సైతం ఘన విజయం సాధించింది. జార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్––కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ (జేఎస్ఎస్‌సీ––సీజీఎల్) పరీక్షను రద్దు చేయటానికి ఎట్టకేలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అంగీకరించింది. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రకటనతో ఉద్యమకారుల శిబిరం ఆనందోత్సాహాలతో పొంగిపోగా... రాష్ట్రంలో గత పన్నెండేళ్ల నుంచీ జరిగిన పరీక్షల్లో అవకతవకలు జరిగాయనీ, వాటిపై కూడా చర్యలు తీసుకోబోతున్నామనీ ఆయన చెప్పటం వేలాదిమంది ఉద్యోగుల జీవితాలను ప్రశ్నార్థకం చేసింది. ఆ నియామకాలన్నీ రద్దు చేస్తారా... చేస్తే దానికి అనుసరించే విధానమేమిటన్న ప్రశ్న ఇప్పుడందర్నీ వేధిస్తోంది. వీరుగాక తమ ఫలితాల కోసం ఎదురుచూస్తున్న వారున్నారు. అన్నీ పూర్తయి నియామకాల కోసం ఎదురుచూస్తున్న మరో 1,975 మంది వీరికి అదనం. తగిన విద్యార్హతలు గలవారంతా ప్రభుత్వోద్యోగం కోసం వెంపర్లాడతారు. ప్రయత్నం ఫలిస్తే జీవితంలో శాశ్వతంగా స్థిరపడిపోవచ్చని ఆశపడతారు. ఆ ఉద్యోగ భద్రత అలాంటిది మరి. కానీ ప్రభుత్వోద్యోగాలు వందల్లో ఉంటే, పోటీపడేవారు లక్షల్లో ఉంటారు. అందుకే తమ చదువులు ఎంతవరకూ పనికొస్తాయన్న భయాందోళనలు అభ్యర్థుల్లో సహజంగానే ఉంటాయి. ఈ పరిస్థితిని శిక్షణ సంస్థలు సొమ్ముచేసుకుంటాయి. లక్షలమంది వేలకు వేలు ఖర్చుచేస్తారు. తీరా ప్రశ్నపత్రాలు లీకయ్యాయని తెలిశాక అలాంటివారి గుండె రగిలిపోదా? ఈ ఆగ్రహావేశాలనుంచే జెన్ జీ ఉద్యమం పురుడు పోసుకుంది. కేంద్ర స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్ష అయినా, ఇప్పుడు జార్ఖండ్‌లో జరిగిన ఉద్యోగ నియామకాలైనా వివాదాస్పదంగా మారింది అందుకే. సమాజంలో, జీవితంలో అనిశ్చితి అలుముకున్న వర్తమానంలో అన్యాయం జరిగిందనుకున్నప్పుడు ఉద్యమాలు పోటెత్తడం అనివార్యమని గ్రహించక, యువత డిమాండ్లను అవగాహన చేసుకోక తమకు అలవాటైన పద్ధతుల్లో ఉద్యమాల్ని అణిచేద్దామని ఢిల్లీలోనూ, రాంచీలోనూ పాలకులు ప్రయత్నించారు. రెండుచోట్లా పాలక కూటములు వేర్వేరు. అవి పరస్పరం ప్రత్యర్థి పక్షాలు. అయినా వారి



చర్యల్లో సారూప్యత కనబడటం గమనించదగ్గది. రెండుచోట్లా చివరకు పాలకులు వాస్తవం గ్రహించక తప్పలేదు.

జార్ఖండ్‌లో ఉద్యోగ నియామక పోటీ పరీక్షలన్నిటినీ టీఎస్పార్ డేటా ప్రాసెసింగ్ ప్రైవేటు లిమిటెడ్(టీడీపీఎల్) నిర్వహిస్తూ వచ్చింది. ఈ సంస్థ జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్‌సీ) కోసం ఇంతవరకూ 10 పరీక్షలు, జెఎస్ఎస్‌సీకి 5 నిర్వహించింది. వీటిద్వారా బ్లాక్ సప్లయ్ ఆఫీసర్ మొదలుకొని డిప్యూటీ కలెక్టర్, టీచర్, సివిల్ జడ్జీ, ప్రాసిక్యూటర్ వరకూ అనేక పోస్టులు భర్తీ అయ్యాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో త్రిశంకు స్వర్గంలో పడ్డామనీ, జనం దృష్టిలో నేరగాళ్లుగా మిగులుతామనీ వారంతా గొల్లుమంటున్నారు. తమ నిర్లక్ష్యంతో, కొన్నిసార్లు కుమ్మక్కుతో యువత ఆశయాలపై చన్నీళ్లు చల్లుతున్నామని పాలకులు గుర్తించటం లేదు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికీ ఎన్డీయే కూటమి ప్రభుత్వం మొండిగా ప్రవర్తిస్తోంది. టీడీపీ నేతలు క్రీడా ధ్రువీకరణ పత్రాలివ్వటం, సర్కారు ఉద్యోగాలు పంచడం వింత. జాతీయస్థాయి పతక గ్రహీతలు కూడా వారిముందు బలాదూరే! కూటమి భాగస్వామిగా ఉన్న బీజేపీ కళ్లు మూసుకుంది. జార్ఖండ్‌లో ఉద్యమవీరుల పార్టీగా ప్రతిష్ఠ పొందేందుకు నానారకాల ప్రయత్నం చేసిన పక్షమే అక్రమాలెక్కడంటూ దబాయింపులకు దిగుతోంది. దగాపడిన డీఎస్సీ అభ్యర్థులు చానెళ్లలో తమ గోడు వినిపిస్తుంటే... ప్రశ్నపత్రాల లీక్ మొదలుకొని ర్యాంకుల ప్రకటన, నియామకాల వరకూ సర్వం సందేహాలకు తావిస్తుంటే టీడీపీకి 'తందాన తాన' పక్షంగా మిగిలింది. పరీక్ష నిర్వహణ వ్యవస్థలో ఉన్న వ్యక్తే ఫస్ట్ ర్యాంకర్ అని తెలిసి గుట్టుచప్పుడు కాకుండా అతగాడి పేరు డేటానుంచి మాయం చేయటం దేన్ని సూచిస్తోంది? జార్ఖండ్‌ను చూశాకైనా బుద్ధి తెచ్చుకుని తప్పు గ్రహించక పోతే కూటమి పక్షాలకు ఏపీ జనం టోకున బుద్ధి చెప్పటం ఖాయం.

# ట్రంప్ మ్యాప్‌ల సంబరం!

హోర్ముజ్ జలసంధిని 'చాలా త్వరలోనే' అమెరికా భూభాగంగా మారుస్తానని గతవారం ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పుడు ఇరాన్‌పై మళ్లీ భీకర దాడులకు తెగబడొచ్చని కొందరు అనుమానించారు. తీరా మంగళవారం ఆయన చేసిందల్లా 'అమెరికా కొత్త భూభాగం' అని రాసివున్న హోర్ముజ్ జలసంధి మ్యాప్‌ను విడుదల చేయటమే. దీంతో ఇరాన్ దౌత్యవేత్తలు ప్రతిదాడికి దిగారు. కాలిఫోర్నియాను ఇరాన్ భూభాగంగా చూపుతూ ఇరాన్ కాన్సులేట్ ఒక చిత్రపటాన్ని విడుదల చేసింది. వేరే దేశాల భూభాగాలు డిమాండ్ చేయటం, వాటిని అమెరికా భౌగోళిక చిత్రపటాల్లో భాగంగా చూపటం ట్రంప్‌కు కొత్తేం కాదు. రెండోసారి అధికారంలోకొచ్చిన వెంటనే గ్రీన్‌లాండ్‌పై ఆయన కన్నుపడింది. అలాగే కెనడాను అమెరికాలో విలీనం చేసుకుని 51వ రాష్ట్రంగా మారుస్తామనీ, పనామా కాల్వ ఇకపై తమదేననీ, గాజాను 'సొంతం' చేసుకుంటామనీ కూడా పలుమార్లు చెప్పారు. అందుకు సంబంధించి ఒక వీడియో రూపొందించి విడుదల చేశారు. వెనిజులా మ్యాప్‌లో అమెరికా జెండాను సూచించే రంగులు నింపారు. అలాగే ఇకపై గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా వ్యవహరించాలంటూ ఉత్తర్వులు జారీచేశారు. అట్లాంటిక్ మహాసముద్రంలోని ఈ ప్రాంతం మెక్సికోకు పశ్చిమ, దక్షిణ దిశల్లో, అమెరికాకు ఉత్తరంవైపు, క్యూబాకు ఆగ్నేయంవైపు ఉంది. పేరు మార్చినా ప్రాదేశిక జల పరిధులేమీ మారడంలేదు గనుక మెక్సికో, క్యూబాలు ఈ విషయంలో మౌనంగా ఉండిపోయాయి. ఇక పర్షియన్ గల్ఫ్ పేరును గల్ఫ్ ఆఫ్ అరేబియాగా మారుస్తామని తొలి ఏలుబడిలో 2017లో ప్రకటించారు. దాంతో అప్పటి



ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ జాగ్రఫీ చదువుకోమని ట్రంప్‌కు సలహా ఇచ్చారు. నిరుడు మే నెలలో సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ పర్యటనకెళ్లే ముందు పేరు మార్పు ఉంటుందని ప్రకటించారు. అటు తర్వాత ఎందుకో దాని జోలికి పోలేదు. ఈ 'భౌగోళిక చిత్రపట దురాక్రమణల్ని' చూసి జనం కాలక్షేపానికి నవ్వుకోవచ్చు. ట్రంప్ ప్రదర్శిస్తున్న అమాయకత్వమో, అజ్ఞానమో చూసి జాలిపడే వారూ ఉండొచ్చు. కానీ అగ్ర రాజ్యాల చరిత్ర తెలిసినవారు దాన్నంత తేలిగ్గా వదిలేయరు. ఒక విశాల పాలస్తీనా భూభాగంలోకి కొన్ని దశాబ్దాల్లో భారీయెత్తున యూదుల్ని తరలించి, అక్కడ నరమేధాలకు పాల్పడి ఇజ్రాయెల్‌ను సృష్టించి, అందుకు ఐక్యరాజ్యసమితి ఆమోదాన్ని 'రాబట్టిన' చరిత్ర ఆ దేశాలది. కనుక ఇప్పుడు ఉబుసుపోక మాట్లాడే మాటల్లో వేరే అర్థాలు ఉండొచ్చన్న అనుమానాలు రావటం సహజం. రాజకీయావతారం ఎత్తి దాదాపు పదిహేనేళ్లవుతున్నా పూర్వాశ్రమంలో నిర్వహించిన రియలెస్టేట్ వ్యాపార ప్రభావంనుంచి ట్రంప్ బయటపడలేకపోతున్నారన్నది వాస్తవం. రియలెస్టేట్ యజమాని మాదిరే ఆయన భూదాహంతో అల్లాడిపోతున్నారు. 'మళ్లీ అమెరికాను ఉన్నతంగా చేద్దాం' అనే నినాదం సారాంశం ఖనిజ సంపద పుష్కలంగా ఉండే ప్రాంతాలను అమెరికాలో విలీనం చేసుకోవటమేనన్న సందేశాన్ని ట్రంప్ పంపుతున్నారు. అందుకే అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భార్య ఉషా వాన్స్ గ్రీన్‌లాండ్ సందర్శనకెళ్లినప్పుడు డెన్మార్క్, గ్రీన్‌లాండ్‌ల నుంచి తీవ్ర నిరసనలు ఎదురయ్యాయి. దాంతో చేసేదిలేక ఆమె మధ్యలోనే ఆ పర్యటనను విరమించుకుని వెనక్కిపోవాల్సి వచ్చింది. జనం భావోద్వేగాలు రెచ్చగొట్టి అధికారంలోకొచ్చినవారు వాటిపైనే మనుగడ సాగించాలనుకోవటం సహజం. అలాగైతేనే వారి వైఫల్యాలు మరుగునపడతాయి మరి. ఈ బాపతు నేతలు అందరి దృష్టి తమపైనే ఉండాలన్న తపనతో వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తుంటారు. ట్రంప్ దీనికి భూదాహాన్ని కూడా చేర్చారు. ఈ భౌగోళిక చిత్రపటాల్ని చూసిన 'మాగా' జనం నిజంగానే ట్రంప్ వాటిని జయించుకొస్తారన్న భ్రమల్లో ఉంటారు. ఒకపక్క అరేబియా సముద్రంలో లంగరేసిన విమానవాహక నౌక యూఎస్ఎస్ అబ్రహాం లింకన్‌లో దుర్భర పరిస్థితులున్నాయనీ, కొందరు ఆత్మహత్యా యత్నం కూడా చేశారనీ వార్తలొస్తున్నాయి. అందులో పనిచేసే రక్షణ సిబ్బందిని వెనక్కు పిలిపించాలని వారి కుటుంబాలనుంచి ఒత్తిళ్లు వస్తున్నాయి. అందుకే చవకబారు చిత్రపట వివాదాలు కట్టిపెట్టి ఇరాన్‌తో సంధికి ప్రయత్నించడం అమెరికా శ్రేయస్సుకు, రాజకీయంగా ట్రంప్‌కు మంచిది.

# తమిళ రాజకీయాల్లో సెల్యూట్ ఫీవర్

**చెన్నై :** తమిళనాడు పాలిటిక్స్‌లో పర్సనల్ టార్గెట్స్ సీజన్ నడుస్తోందిప్పుడు. సరిహద్దులు దాటిన రాజకీయ కక్ష్య.. దారి తప్పి వ్యక్తిగత విమర్శల వైపు తిరుగుతోంది. మొన్న విజయ్‌ను టార్గెట్ చేస్తూ బీజేపీ స్టేట్ చీఫ్ నైనార్ నాగేంద్రన్ చేసిన 'అయ్యా.. అమ్మ' వ్యాఖ్యల వివాదం మరువకముందే.. ఇప్పుడు విజయ్–త్రిష సెల్యూట్‌పై డీఎంకే విమర్శలు గుప్పిస్తోంది. మొత్తానికి.. తంబీల రాజకీయం మరీ వ్యక్తిగత విమర్శలవైపు వెళ్తున్నాయి. కోలీవుడ్‌లో ఆ ఇద్దరి కాంబినేషన్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. కానీ, ఈసారి సీన్ మారింది. వేదిక సినిమా థియేటర్ కాదు.. చెన్నైలోని చారిత్రాత్మక సెయింట్ జార్జ్ కోట. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ తొలిసారి సీఎం హోదాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అయితే, ఈ అధికారిక వేడుకల్లో అందరి దృష్టిని ఆకర్షించింది మాత్రం ముందు వరుసలో కూర్చున్న త్రిష కృష్ణన్. పసుపు రంగు చీరలో మెరిసిపోతూ.. వీఐపీ గ్యాలరీలోని ఫ్రంట్ రోలో.. విజయ్ తల్లిదండ్రుల పక్కనే కూర్చుని ఆద్యంతం ఉల్లాసంగా.. ఉత్సాహంగా కనిపించారు త్రిష. సీఎం విజయ్ జాతీయ జెండాను ఎగురవేసిన సమయంలోనూ ఎంతో గౌరవంతో సెల్యూట్ చేశారు. అది కామన్. ఎవరైనా చేసేదే. బట్.. ఆ తర్వాత అధికారిక కార్యక్రమాలను విజయ్ పరిశీలిస్తున్న సమయంలోనూ ఆమె సెల్యూట్ చేస్తూ మొబైల్‌లో ఫొటోలు తీస్తూ కనిపించారు. ఇక పరేడ్ ముగించుకుని సీఎం విజయ్ ముందుకు సాగుతున్న తరుణంలో.. అక్కడ ఉన్న త్రిషకు సెల్యూట్ చేశారు. దానికి అంతే గౌరవంతో త్రిష కూడా సీఎం విజయ్‌కు నవ్వుతూ సెల్యూట్ చేశారు. అంతే.. ఈ ఒక్క క్లాప్ మూడు రోజులుగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో తెగ వైరల్ అవుతోంది. దళపతి ఫ్యాన్స్ ఈ మూమెంట్‌ను ట్రెండ్ చేస్తుంటే.. రాజకీయ వర్గాల్లో మాత్రం ఇది తీవ్ర దుమారానికి దారితీసింది. ఈ వ్యవహారంపై ప్రధాన ప్రతిపక్షం డీఎంకే పత్రిక మురసోలి తీవ్ర విమర్శలు గుప్పించింది. అసలు ఏ అర్హత ఉందని, ఏం హోదా ఉందని త్రిషను ముందు వరుసలో కూర్చోబెట్టారని నిలదీసింది. మురసోలి తన సంపాదకీయంలో ఈ ఘటనను ఒక సిగ్గుచేటు దృశ్యంగా అభివర్ణించింది. ఒక ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో ఇలాంటి వ్యవహారం అసలేమాత్రం సముచితం కాదని మండిపడింది. నిజానికి ఈమధ్య కాలంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో త్రిష హాజరు కావడం పెద్ద చర్చనీయాంశంగా మారుతోంది. మే నెలలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమానికి కూడా ఆమె హాజరయ్యారు. ఆ వేడుక జరుగుతుండగా త్రిష తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్న వీడియో కూడా అప్పట్లో వైరల్ అయింది. విజయ్, త్రిష చాలా ఏళ్లుగా అత్యంత ఆప్తమిత్రులుగా ఉంటున్నారు. వీరిద్దరి సాన్నిహిత్యంపై తరచూ సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో ఎన్నో ఊహాగానాలు, ప్రచారాలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడు మురసోలి పత్రిక సైతం విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రచారాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ విమర్శల డోస్ పెంచింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ముఖ్యమంత్రి విజయ్ హోదాకు ఉండాల్సిన గౌరవం గాలిలో కలిసిపోయిందని గట్టిగా విమర్శించింది. ఎలాంటి సంకోచం లేకుండా ఓ నటిని ముందు వరుసలో కూర్చోబెట్టి.. పదేపదే పరస్పరం సెల్యూట్ చేసుకోవడం ఏంటని ప్రశ్నించింది. విజయ్‌కు ఓటు వేసిన వారే ఈ దృశ్యాన్ని జీర్ణించుకోలేకపోయి ఉంటారంటూ మురసోలి చేసిన ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు తమిళ పాలిటిక్స్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

# పేదల కోసం భూ పంపిణీ చేపట్టాలి

కుటుంబానికి ఎకరం భూమి ఇస్తాం..
'భూలక్ష్మి' పథకం అమలు చేస్తాం
సామాజిక న్యాయం కోసం మరోసారి
భూ పంపిణీ అవసరం కల్వకుంట్ల కవిత

అగ్నిధార న్యూస్ ,(హైదరాబాద్):

రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించాలంటే మరోసారి భూ పంపిణీ జరగాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. పేదల కోసం 'భూలక్ష్మి' పథకం తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి ఎకరం భూమి పంపిణీ చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో బుధవారం మీడియాతో ఆమె మాట్లాడారు. పేదల భూములను పరిశ్రమల పేరుతో లాక్కుంటే ఊరుకునేది లేదని, వారి తరఫున పోరాటం చేస్తామని కవిత తెలిపారు. భూమి అనేది పేదలు, ఆదివాసీలు, మధ్యతరగతి కుటుంబాలకు కేవలం ఆస్తి కాదని.. వారి జీవన భద్రత, సామాజిక గౌరవంతో ముడిపడి ఉందన్నారు. సామాజిక న్యాయం మాటల్లో కాకుండా చేతల్లో చూపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### 'సామాజిక న్యాయం' మా పోరాట ఫలితమే

తాము నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ తర్వాతే ప్రభుత్వం సామాజిక న్యాయం గురించి మాట్లాడటం ప్రారంభించిందని కవిత అన్నారు. 31 నెలలుగా మాట్లాడని ముఖ్యమంత్రి ఇప్పుడు సామాజిక న్యాయం అనే మాట మాట్లాడాల్సిన పరిస్థితి తమ ఒత్తిడి వల్లే వచ్చిందని పేర్కొన్నారు. మంత్రివర్గంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. బీసీలకు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించడం లేదని ఆరోపించారు. మహిళలకు కూడా సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

### పదవుల్లో సామాజిక ప్రాతినిధ్యం ఏదీ?

ప్రభుత్వం వివిధ పదవులు, కమిషన్ల నియామకాల్లో సామాజిక సమతుల్యత పాటించాలని కవిత డిమాండ్ చేశారు. సీనియర్ నేతలకు, వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులకు పదవుల కేటాయింపులో తేడాలు ఎందుకు ఉన్నాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు న్యాయమైన వాటా కల్పించాల్సిందేనన్నారు.

### భూముల విషయంలో ప్రభుత్వం జవాబు చెప్పాలి

రాష్ట్రంలో భూదోపిడీ జరుగుతోందని కవిత ఆరోపించారు. పేదలకు గతంలో పంపిణీ చేసిన భూములను తిరిగి తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. పరిశ్రమల పేరుతో అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోవడం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. '22-ఏ' నిబంధనను ప్రభుత్వం భూముల వ్యవహారాల్లో దుర్వినియోగం చేస్తోందని ఆమె ఆరోపించారు.



ధరణి, భూభారతి వ్యవస్థలను సక్రమంగా వినియోగించాలని, భూ రికార్డుల విషయంలో పారదర్శకత పాటించాలని కోరారు.

### భూలక్ష్మితో ప్రతి కుటుంబానికి ఎకరం

అధికారంలోకి వస్తే 'భూలక్ష్మి' పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఎకరం భూమి పంపిణీ చేస్తామని కవిత ప్రకటించారు. ప్రభుత్వ భూములు, భూదాన్ భూములు తదితర భూములపై సమగ్ర లెక్కలు తీసి అర్హులైన పేదలకు పంపిణీ చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

"భూమి ఉంటేనే పేదలకు సామాజిక గౌరవం, ఆర్థిక భద్రత వస్తుంది. సామాజిక న్యాయం నిజంగా అమలు కావాలంటే భూ పునఃపంపిణీ జరగాలి. పేదల భూములను లాక్కుంటే మాత్రం ఊరుకునేది లేదు.. వారి తరఫున పోరాటం చేస్తాం" అని కవిత స్పష్టం చేశారు.

## ఉప్పల ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత



సిమెంటు బస్తాలు అందజేసిన ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల జూలపల్లి గ్రామ పంచాయతీ కి చెందిన జిల్లెల్ల నాగయ్య తండ్రి పేరు రామయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో స్థానిక నాయకుల ద్వారా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా ట్రస్ట్ ద్వారా నిర్మాణం కొరకు స్టీల్ సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## స్వతంత్ర సమరయోధులు బిక్కుమల్ల ముత్యాలు సేవలు మరువలేనివి



కస్తూరి గాంధీ పాఠశాలలో సమాధికి నివాహాలు అర్పించిన సర్పంచ్ నాయకులు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ తొలి సర్పంచ్ బిక్కు మాండ్ల ముత్యాలు వర్ధంతి సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలో నీ కస్తూరి గాంధీ పాఠశాలలో స్వతంత్ర సమరయోధులు వెల్దండ గ్రామ తొలి సర్పంచ్ బిక్కుమాండ్ల ముత్యాలు వర్ధంతి గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముత్యాలు సమాధికి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి పూలమాలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు గ్రామ మాజీ సర్పంచ్ యన్నశీ భూపతిరెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్ బికుమాండ్ల శ్రీనివాసులు ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్ ఉప్పు ఆంజనేయులు వార్డు సభ్యులు వెంకటేష్ పురుషోత్తం చారి మల్లేశ్వరి రంగనాథం ముదిగొండ రమేష్ రాఘవరెడ్డి బాధ పల్లి రమేష్ శ్రీను రాజు తో పాటు తదితరులు ఉన్నారు

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆత్మీయ సమావేశం

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విడియో గ్రాపర్లకి ఉచిత కోర్సు
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్
సుశీకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని లయన్స్ క్లబ్ భవన్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫోటో, వీడియో గ్రాఫర్లకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, ఫోటోగ్రఫీ రంగం ప్రాముఖ్యతను వివరిస్తూ మాట్లాడారు. ఫోటోగ్రఫీ ఆవిర్భావం నుంచి నేటి ఆధునిక డిజిటల్ ఫోటోగ్రఫీ వరకు ఈ రంగం ఎన్నో మార్పులు, సాంకేతిక అభివృద్ధిని సాధించిందని తెలిపారు. ఒకప్పుడు ఒక జ్ఞాపకాన్ని ఫోటో రూపంలో భద్రపరచడమే ప్రధానంగా ఉన్న ఫోటోగ్రఫీ, నేడు ఆధునిక కెమెరా టెక్నాలజీ, వీడియో గ్రాఫీ, డ్రోన్ ఫోటోగ్రఫీ, సినిమాటోగ్రఫీ, ఫోటో-- వీడియో ఎడిటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్, సోషల్ మీడియా కంటెంట్ క్రియేషన్ వంటి అనేక విభాగాలతో విస్తరించిందన్నారు, ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం కెమెరా వినియోగంపై మాత్రమే కాకుండా ఆధునిక సాఫ్ట్‌వేర్, ఎడిటింగ్, డిజైనింగ్, వీడియో ప్రొడక్షన్ తదితర నైపుణ్యాలపై పట్టు సాధించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫోటో, వీడియో గ్రాఫర్లకు త్వరలో ఉచిత నైపుణ్య శిక్షణ కోర్సు కల్వకుర్తి మరియు పరిసర ప్రాంతాల్లోని ఫోటో, వీడియో గ్రాఫర్ల నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసేందుకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో ప్రత్యేక నైపుణ్య శిక్షణ కోర్సును ఉచితంగా ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు, ఈ కోర్సులో ఫోటో ఎడిటింగ్, వీడియో ఎడిటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్, కలర్ గ్రేడింగ్, సినిమాటోగ్రఫీ, డిజిటల్ కంటెంట్ క్రియేషన్ తదితర ఆధునిక అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ అందించేలా ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు, అంతే కాకుండా శిక్షణకు అవసరమైన అధునాతన సాఫ్ట్‌వేర్‌ను సమకూర్చి, నిపుణులైన శిక్షకుల ద్వారా ఫోటో, వీడియో గ్రాఫర్లకు ప్రాక్టికల్‌గా శిక్షణ ఇప్పిస్తామని స్పష్టం చేశారు. ఈ శిక్షణ కేవలం సర్టిఫికెట్‌కు పరిమితం కాకుండా, వారి వృత్తిలో నేరుగా ఉపయోగపడేలా, ఉపాధి మరియు ఆదాయ అవకాశాలను మెరుగుపరుచుకునే విధంగా రూపొందించనున్నట్లు తెలిపారు, కాలంతో పాటు టెక్నాలజీ మారుతోంది. టెక్నాలజీ మారుతున్న కొద్దీ మన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలి. ఫోటోగ్రఫీని వృత్తిగా కొనసాగిస్తున్న వారికి ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి, వారి వృత్తిపరమైన అభివృద్ధికి నా వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఫోటో, వీడియో





గ్రాఫర్లకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను ఉచితంగా అందించేందుకు ఐక్యత ఫౌండేషన్ ముందుకు రావడం పట్ల యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో

ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షు రంగినేని రవికుమార్, ఉపాధ్యక్షులు రియాజ్, ప్రధాన కార్యదర్శి నందు, కోశాధికారి వంశీ లతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు ప్రతినిధులు, సభ్యులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ వారి సౌజన్యంతో త్రాగునీటి స్వచ్ఛ ధార




సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన గ్రామ సర్పంచ్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఆమనగల్ మండలంలోని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆమనగల్ మండలంలోనీ ఆకుతోటపల్లి గ్రామ పంచాయతీలోనీ జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో వాటర్ ట్యాంక్‌ను ప్రత్యేక పద్ధతిలో శుభ్రపరిచారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీను, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వర్ష కాలం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ప్రతి ఒక్కరూ గ్రామంలోని తాగునీటి నిల్వ ట్యాంకును ఆధునిక జర్మన్ టెక్నాలజీతో పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడి, ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు తాగునీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ఎల్లప్పుడూ ఆయనకు రుణపడి ఉంటామని రానున్న రోజుల్లో ఆయనకు మా సహాయ సహకారాలు ఉంటాయని వారు అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో కూడా నిర్వహించాలని ఐక్యత ఫౌండేషన్‌ను చైర్మన్ సుశీకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామ సర్పంచ్ న్యాల పట్ల నరేందర్ రెడ్డి కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పార్టీనియశీ నిర్మూలనపై రైతులకు అవగాహన కార్యక్రమం



అగ్నిధార న్యూస్ మంథని :

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా, వ్యవసాయ శాఖ సంయుక్తంగా బుధవారం పార్టీనియం నిర్మూలన పై అవగాహన కార్యక్రమంను రైతులకు సూరయపల్లి రైతు వేదిక లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా. టి. వినోద్ కుమార్ పార్టీనియం వల్ల పంటలు, మనుషులు, జంతువులకు కలిగే నష్టాలను రైతులకు వివరించారు. పార్థీనియం అనే కలుపు మొక్క పత్తి, కంది, పొలం గట్ల మీద అధికంగా ఉండి పంట దిగుబడిని 35 శాతం వరకు తగ్గిస్తుందని దీనితోపాటు పంటకు పోషకాలను నీటిని అందకుండా చేస్తూ ఎదుగుదలను అడ్డుకుంటుందని వివరించారు. అలాగే మనుషులకు, జంతువులకు పార్టీనియం వలన విషపూరిత ప్రభావాలు ఉంటాయని తెలిపారు మనుషుల్లో అయితే చర్మ ఎలర్జీలు, శ్వాస సంబంధిత సమస్యలు, పశువుల్లో పాలు చేదుగా మారే అవకాశం ఉన్నందున రైతులు ఎప్పటికప్పుడు వీటిని పూత రాకముందే తీసివేసి ఖాళీ ప్రదేశాల్లో వీటిని తగులబెట్టి శాశ్వతంగా నిర్మూలన చేయాలి లేనిచో ఈ కలుపు మొక్క పుప్పొడి వేల సంఖ్యలో విత్తనాలను వెదజల్లుతూ తీవ్ర నష్టం చేకూరుస్తుందని, రసాయనిక పరంగా నిర్మూలన చూసినట్లయితే 2 4డి, గ్లైఫోసిట్ వంటి మందులతో దీనిని నిర్మూలించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అంజనీ, మండల వ్యవసాయ అధికారి నవ్య , వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆటో కార్మికుల డిమాండ్

**మేడ్చల్ :** కాప్రా లోస్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రజల ఇళ్ల నుంచి ప్రతిరోజూ చెత్తను సేకరిస్తూ నగర పారిశుధ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్?2026 అమలుపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాంకీ సంస్థను వెంటనే రద్దు చేసి కార్మికుల ఉద్యోగ భద్రతను కాపాడాలని కోరుతున్నారు. ప్రజల ఇళ్ల నుంచి నిత్యం చెత్తను సేకరిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికులు తమ సమస్యలను ప్రత్యేక లా కమిషన్ ను ఏర్పాటు చేసి ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతున్నారు. స్వచ్ఛ ఆటో కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు.. వారి కుటుంబాల జీవనోపాధి, పిల్లల విద్య, సామాజిక భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనలు 2006 ద్వారా నోటిఫై చేసిన నేపథ్యంలో ఈ నిబంధనలను శాస్త్రీయంగా, సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు

## గృహప్రవేశ వేడుకకు ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య



అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"

రాయికోడ్ మండలం, అల్లాపూర్ గ్రామం:అల్లాపూర్ గ్రామానికి చెందిన ఉసిరికెపల్లి మల్లన్న -- నాగమణి కుటుంబం నూతనంగా నిర్మించిన గృహంలో బుధవారం నిర్వహించిన గృహప్రవేశ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డి సి ఎం ఎస్ చైర్మన్ సిద్ధన్న పాటిల్, మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదారనాథ్ పాటిల్, బస్వరాజ్ పాటిల్, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, అల్లాపూర్ సర్పంచ్ చరణ్ కుమార్, కూసునూర్ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, పండు రంగారెడ్డి, నవీన్, హుల్గేరా సర్పంచ్ నర్సింహా, మాజీ సర్పంచ్ సతీష్, మాజీ ఎంపీటీసీ పండరి, మాజీ యువజన అధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని గృహప్రవేశ వేడుకను విజయవంతం చేశారు. నూతన గృహ యజమానులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ యజమానిపై కేసు నమోదు చేసిన పోలీసులు


అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి గ్రామ శివారు నుంచి తెల్లవారు జామున అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు గుర్తించారు. అక్రమ ఇసుక రవాణాపై నిఘా ఉంచిన పోలీసులు, టిప్పర్‌ను వెంబడించి రఘుపతిపేట గ్రామ శివారులో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఇసుకతో ఉన్న టిప్పర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, అక్రమంగా ఇసుక తరలిస్తున్నందుకు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కురుమూర్తి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## నల్లంపల్లి, పీపడపల్లి పాఠశాలలను సందర్శించిన అధికారులు

అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"



రాయికోడ్ మండలంలోని ఎం పియుపిఎస్ నల్లంపల్లి, ఎంపి యుపిఎస్ పీపడపల్లి పాఠశాలలను మండల విద్యాధికారి జి నర్సిములు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె. నగేష్ సందర్శించారు. ఈ సందర్భంగా 2వ తరగతి విద్యార్థుల ఎఫ్ ఎల్ ఎన్ ( ఫంక్షనల్ లిట్రసి, న్యూమరసి ) అభ్యసన స్థాయిని అధికారులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చదవడం, రాయడం, గణిత ప్రాథమిక అంశాలపై వారి అవగాహనను పరిశీలించారు.

అలాగే పాఠశాలలో యు - డైస్ వివరాల నమోదు, నవీకరణ తదితర అంశాలను పరిశీలించి, వివరాలు సక్రమంగా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఈఓ జి నర్సిములు సూచించారు.

# రహదారుల అభివృద్ధికి భారీగా నిధులు

**సుల్తానాబాద్ బైపాస్ మంజూరుకు కృషి చేస్తాం**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రులు**

**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్**

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, వ్యాపారాలు విస్తరించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.సుల్తానాబాద్ మండలం గరేపల్లిలో బుధవారం రూ.219 కోట్ల 67 లక్షల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తో కలిసి శంకుస్థాపన చేసారు.ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ఎమ్మెల్యే విజయరమణారావు ఎల్లప్పుడూ పెద్దపల్లి అభివృద్ధి గురించే ఆలోచిస్తూ పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరు చేశామని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో రోడ్లు, భవనాల శాఖ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.17 వేల కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంత భారీ మొత్తంలో రహదారి పనులు చేపట్టడం లేదన్నారు. హెచ్ఏఎం విధానంలో ప్రభుత్వం 40 శాతం, కాంట్రాక్టర్ 60 శాతం నిధులు భరించే విధంగా పనులు చేపడుతున్నామని, నేడు శంకుస్థాపన చేసిన రహదారి పనులను రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పనులు వారం రోజుల్లోనే క్షేత్రస్థాయిలో ప్రారంభమవుతాయని అన్నారు.రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ప్రమాదాల నివారణకు వాహనదారులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. రహదారులు సంక్షేమ పథకాలతో సమానంగా అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.గత ప్రభుత్వం సుమారు రూ.40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని మంత్రి అన్నారు. హైదరాబాద్ నుంచి రామగుండం వరకు కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై కేంద్ర మంత్రితో చర్చలు జరిపామని, ప్రతిపాదిత రహదారిలో సుల్తానాబాద్ బైపాస్‌ను కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాజెక్టును చేపడుతోందని అన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచి నీటిని ఎత్తిపోసి సాగునీరు అందించడంతో రికార్డు స్థాయిలో సాగు నమోదైందని తెలిపారు. నెహ్రూ హయాంలో నిర్మించిన అనేక ప్రాజెక్టులు ఇప్పటికీ సురక్షితంగా ఉండి లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాయని పేర్కొన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ విజయరమణారావు విక్రమార్కుడిలా ప్రజలు, రైతుల కోసం నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో సమస్యలను పారదర్శకంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన మంత్రి పదవిని త్యాగం చేసి ఉద్యమానికి మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు.గత పది సంవత్సరాల పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం కఠిన పరిస్థితుల్లోనూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తుమ్మల అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలలు నిర్మిస్తున్నామని, ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఇటీవల టీమ్స్ ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు విఫలమైన సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారం లేకున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గోదావరి, కృష్ణా జలాల్లో రాష్ట్రానికి న్యాయమైన వాటా సాధించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి మరో 6 వేల ఎకరాల సాగు అవసరమని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్, స్ప్రింక్లర్, రుణమాఫీ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించిందని, అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడంతో పాటు రైతుల నుంచి పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. మొక్కజొన్నను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..గత పది సంవత్సరాల్లో పెద్దపల్లి జిల్లాలో కేవలం రూ.900 కోట్ల విలువైన రహదారి పనులు మాత్రమే మంజూరయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1,700 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి సాధ్యమైందన్నారు.ప్రభుత్వ విప్ విజయరమణారావు కృషితో పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయని తెలిపారు. కొత్త పోలీస్ స్టేషన్, అవసరమైన ప్రభుత్వ భవనాలు, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. రూ.1,700 కోట్ల రహదారి పనులతో రైతులు, వ్యాపారులు తమ ఉత్పత్తులను వేగంగా రవాణా చేసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలో రైస్‌మిల్లులు అధికంగా ఉన్నందున గోదాముల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి కోతలు లేకుండా రైతుల





నుంచి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి సంవత్సరంలో 3,500 ఇళ్లు మంజూరు చేయగా, ప్రస్తుతం మరో 2 వేల ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో మహిళలకు అందించిన పావలా వడ్డీ రుణాల పథకాన్ని విస్మరించారని, ప్రస్తుత ప్రభుత్వం వడ్డీలేని రుణాల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. హైదరాబాద్--రామగుండం గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనలో సుల్తానాబాద్ బైపాస్‌ను చేర్చేలా ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని చెప్పారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల్లో పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో సుమారు రూ.180 కోట్ల విలువైన హెచ్ఏఎం రహదారి పనులకు నేడు శంకుస్థాపన చేశామని అన్నారు.జూలపల్లి మండల కేంద్రంలో రూ.15 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రూ.7.35 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, గంగారం, ఉషన్నపల్లి, పాండిల్ల గ్రామాల్లో రూ.17 కోట్లతో సింగిల్ లేన్ రహదారులను డబుల్ లేన్‌గా విస్తరించే పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే పెద్దపల్లి బైపాస్ రహదారికి మంజూరు వచ్చినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.82 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. భూసేకరణకు అవసరమైన మరో రూ.27 కోట్లను ముఖ్యమంత్రి సహకారంతో త్వరలో విడుదల చేయిస్తామని, ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ రహదారిని పూర్తి చేసి ఆర్అండ్‌బీ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సుల్తానాబాద్ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున బైపాస్ రహదారి అత్యవసరమని ప్రభుత్వ విప్ తెలిపారు. రాజీవ్ రహదారి పరిధిలో సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి అవకాశం ఉందని, భూసేకరణ పూర్తి చేయాల్సి ఉందన్నారు. సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి ఆర్అండ్‌బీ, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గానికి కేంద్ర గ్రాంట్లు, నాన్‌ప్లాన్ నిధుల కింద అనేక రహదారులు మంజూరయ్యాయని విజయరమణారావు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా 40 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, 11 పీఏసీఎస్‌ల సమన్వయంతో నాబార్డ్ రుణం ద్వారా మరో 15 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి అనుమతులు మంజూరై పనులు కొనసాగుతున్నాయని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు చేసి పది రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేశామని అన్నారు. మరో 60 వేల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యం, 5 వేల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని, సుల్తానాబాద్‌లో కొత్త ఐబీ అతిథి గృహం నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేయాలని కోరారు.

**రామగుండం ఎమ్మెల్యే మాట్లాడుతూ**

రామగుండం నియోజకవర్గానికి మరిన్ని హెచ్ఏఎం రహదారులు మంజూరు చేయాలని ఆర్అండ్‌బీ మంత్రిని కోరారు.హైదరాబాద్--రామగుండం రహదారి నిర్వహణ సక్రమంగా లేదని, ఈ రహదారిని విస్తరించడంతో పాటు అవసరమైతే కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, గోదావరిఖని డిప్యూటీ మేయర్ పారుపల్లి ఎల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల, శ్రీధర్ బాబు

**రూ.800 కోట్లతో చేపట్టిన మంథని రోడ్ల అభివృద్ధి పనులను 18 నెలల్లో పూర్తి చేస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**ప్రతి 15 రోజులకు మంథని రహదారి పనులపై సమీక్ష**

**రూ.20 కోట్లతో ఎన్ఎసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్**

**కమాన్‌పూర్--మంథని నాలుగు లేన్ల రహదారికి రూ.200 కోట్లు మంజూరు చేసేందుకు సీఎం ఆమోదం తీసుకుంటాం**

**ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి**

**అగ్నిధార న్యూస్ మంథని :**

మంథని నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తోందని, గత రెండున్నరేళ్లలో సుమారు రూ.800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామని, ఈ పనులను 18 నెలల్లో పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.మంథనిలోని గంగాపురి వద్ద రూ.20 కోట్లతో ఎన్ఎసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, మంథని--రామగుండం నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులకు రూ.21 కోట్లు, ఇతర ఆర్అండ్‌బీ రహదారి పనులకు రూ.97 కోట్లు, మంథని పట్టణంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రూ.15 కోట్లతో బీటీ రోడ్లు, రూ.9 కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు.మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో నాలుగు మండలాల లబ్ధిదారులకు రేషన్ (స్మార్ట్) కార్డులు, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మైనార్టీలకు కుట్టుమిషన్లు, మహిళా స్వశక్తి సంఘాలకు చెక్కులను మంత్రులు పంపిణీ చేశారు.

**ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ...**

దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిన మహనీయుడు పీవీ నరసింహారావు, అజాతశత్రువు దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రాతినిధ్యం వహించిన మంథని నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన సహచర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు మంథనికి రావడం సంతోషంగా ఉందన్నారు.మంథని నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ.800 కోట్లకు పైగా నిధులు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. నల్గొండలో కూడా ఇంత భారీగా నిధులు మంజూరు కాలేదన్నారు.

**ప్రతి 15 రోజులకు మంథని రహదారి పనులపై సమీక్ష :**

గోదావరి నదిపై హై లెవల్ బ్రిడ్జికి రూ.125 కోట్లు, బైపాస్ రహదారికి రూ.162 కోట్లు, హెచ్ఏఎం రహదారులకు రూ.203 కోట్లు, మంథని--ఓడేడు రహదారికి రూ.60 కోట్లు తదితర పనులకు నిధులు మంజూరు చేశామని చెప్పారు.మంథని నియోజకవర్గంలోని అన్ని రహదారి పనులను 18 నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రతి 15 రోజులకు మంథని రహదారి పనులపై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలందరికీ డబుల్ రోడ్డు సౌకర్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కమాన్‌పూర్ నుంచి మంథని మున్సిపాలిటీ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి సుమారు రూ.200 కోట్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం తీసుకుని, వచ్చే 15 రోజుల్లో ప్రక్రియను పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు.గంగాపురి వద్ద నిర్మిస్తున్న నాక్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మహిళలు, యువతకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆరు నుంచి ఎనిమిది నెలల్లో కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి వివిధ కోర్సుల్లో శిక్షణ అందిస్తామని చెప్పారు.ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం లభించడం సాధ్యం కాదని, ప్రైవేట్ రంగంలో ఉపాధి పొందేందుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కూడా సుమారు రూ.200 కోట్ల పనులకు నిధులు మంజూరు చేశామని మంత్రి తెలిపారు.రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధితో పరిశ్రమలు, వ్యాపారాలు అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ పేరును ఎస్ఐఆర్ ముసాయిదా జాబితాలో పరిశీలించుకోవాలని, ప్రతి ఓటు ముఖ్యమైనదేనని మంత్రి సూచించారు.

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ...**

కష్టకాలంలో కూడా మంథని ప్రజలు తమ వెంట ఉన్నారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి రూ.800 కోట్ల నిధులు మంజూరు చేయడం కూడా తక్కువేనని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రతిభావంతుడని, ఏ పనినైనా పూర్తి చేయగల సామర్థ్యం ఆయనకు ఉందన్నారు.దివంగత శ్రీపాదరావుతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందని, శాసనసభ స్పీకర్‌గా ఆయన మంచి విలువలతో పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. మంథని అభివృద్ధి కోసం ప్రతి ముఖ్యమంత్రి నుంచి నిధులు తీసుకురావడంలో శ్రీధర్‌బాబు కృషి చేస్తున్నారని తెలిపారు.మంథని నియోజకవర్గంలో మంజూరైన అన్ని అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో నాణ్యతతో పూర్తి చేయాలని స్థానిక నాయకత్వానికి సూచించారు. శ్రీధర్‌బాబుకు మంచి పేరు వచ్చేలా స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రైతులు, మహిళలు, చేనేత కార్మికులకు అండగా నిలుస్తోందన్నారు. ఈ ఏడాది చిలకపచ్చ రంగులో నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు అందించామని, రూ.1 లక్ష కోట్ల విలువైన పంటలను కొనుగోలు చేశామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ...**



మంథని ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యేగా ఎన్నికై, కాంగ్రెస్ అధిష్ఠానం ఆశీస్సులతో మంత్రిగా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. మంథని ప్రాంతానికి గత రెండున్నరేళ్లలో సుమారు రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మంథని పట్టణంలోని బ్రిడ్జి నుంచి బస్ డిపో వరకు రూ.15 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని, మానేరు నదిపై కూడా వంతెన మంజూరైందని చెప్పారు.

**మంథని మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి :**

గోదావరి నదిపై హై లెవల్ బ్రిడ్జి, అవసరమైన రహదారి విస్తరణ పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, రహదారి పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, కొత్త రేషన్ కార్డుల జారీ, పాత కార్డుల్లో కొత్త లబ్ధిదారుల చేరిక, డైట్ ఛార్జీల పెంపు, కాస్మెటిక్ ఛార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు.గత పది సంవత్సరాల్లో పేదల గృహ నిర్మాణం నిర్లక్ష్యానికి గురైందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తున్నామని చెప్పారు.మంథని ప్రాంతానికి పరిశ్రమలను తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించామని, కోకాకోలా వంటి బహుళజాతి సంస్థ మంథనిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. చిన్న సాఫ్ట్‌వేర్ కేంద్రం కూడా ప్రారంభమైందన్నారు.యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ఇంజినీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలతో పాటు ఏటీసి, నాక్ స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు.నాక్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు రూ.20 కోట్లు కేటాయించామని చెప్పారు. ఎనిమిది నెలల్లో కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని



అధికారులను కోరారు. అప్పటివరకు సెంట్రనరి కాలనీలో ఉన్న సింగరేణి భవనాలలో నాక్ కేంద్రం నడపాలని ఆయన సూచించారు.మంథని ప్రాంతంలో ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించాలని మంత్రి సూచించారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, వరి సాగును తగ్గించాలని కోరారు. ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు.

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ...**

గత పదేళ్లలో పెద్దపల్లి జిల్లాలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు. నిధులు కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు, నిరుద్యోగ సమస్యపై యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు యువత సమస్యలపై ఉద్యమాల్లో పాల్గొని లాఠీచార్జీలను ఎదుర్కొన్నారని తెలిపారు.గతంలో నిరుద్యోగ సమస్యపై దృష్టి పెట్టని వారు ఇప్పుడు యువతను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో ఏటీసి, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఎంపీ తెలిపారు. యువత ఉద్యోగాలు కావాలా, కేసులు కావాలా అన్నది ఆలోచించి నిర్ణయించుకోవాలని సూచించారు.గత రెండేళ్లలో మణుగూరు--రామగుండం రైల్వే లైన్‌కు సుమారు రూ.4 వేల కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇతర అభివృద్ధి పనులకు కూడా తన కృషితో సుమారు రూ.500 కోట్ల నిధులు మంజూరయ్యాయని చెప్పారు.అనంతరం మంత్రులు వైకుంఠ రథాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మంథని మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, రామగుండం మేయర్ ఎం. స్వామి, డిప్యూటీ మేయర్ పారుపల్లి ఎల్లయ్య,విద్యుత్ శాఖ సలహాదారు కాచే శశిభూషణ్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల్లో అండర్ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం..

**సమస్యను గుర్తించి పనులు చేపట్టిన సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలోని పలు కాలనీలలో నెలకొన్న అండర్ డ్రైనేజీ సమస్యలకు సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి చొరవతో పరిష్కారం లభించింది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు నిలిచిపోవడం, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కాలనీ ప్రజలతో సమస్యను గుర్తించిన సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టారు.కాలనీల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచే పనులను చేపట్టడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ మార్గాల్లో ఏర్పడిన అడ్డంకులను తొలగిస్తూ, మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఇబ్బందులు తగ్గనున్నాయి.గ్రామంలో పారిశుద్ధ్యానికి, ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటికి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతులను మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.అండర్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంపై కాలనీవాసులు సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా గ్రామంలోని మిగిలిన సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల సమస్యలే ప్రాధాన్యంగా.. అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ సునీత ప్రభాకర్ నీ గ్రామస్థులు అభినందనలు వ్యక్తం చేశారు.

## ఎస్సీ, ఎస్టీ హామీలను అమలు చేయాలి

**మాదిగ శక్తి సంక్షేమ సంఘం డిమాండ్**

అగ్నిధార న్యూస్,(పెద్దపల్లి) :



కాంగ్రెస్ పార్టీ 2023లో చేవెళ్ల సభలో ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని మాదిగ శక్తి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్ని మాదిగ డిమాండ్ చేశారు. ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి రూ.12 లక్షలతో పాటు ప్రకటించిన పథకాలను అమలు చేయాలని కోరారు.హామీలు ఇచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా అమలుకు నోచుకోకపోవడంపై రిజర్వేషన్ ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాలని అన్నారు. ప్రభుత్వం హామీలను అమలు చేసేలా ఒత్తిడి తేవాలని, లేనిపక్షంలో పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలుపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఈ నెల 26న చేవెళ్ల ఎస్వీఆర్ గ్రౌండ్‌లో 'చాయ్ పే చర్చ' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దళిత, గిరిజన, ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజాస్వామికవాదులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించొద్దు




**25 ఏళ్లుగా సేవలందిస్తున్న కార్మికులనే కొనసాగించాలి**
**నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలి: సీఐటీయూ**

అగ్నిధార న్యూస్,(తాండూర్):

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించవద్దని సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని కోరారు. ఈ మేరకు బుధవారం తాండూర్ ఎంఈవో కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సీసీఓ కె.ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దాగం రాజారాం మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గత 25 ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికులు నాణ్యమైన భోజనం వండి అందిస్తున్నారని తెలిపారు. అలాంటి కార్మికులను పక్కనపెట్టి మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలనే నిర్ణయం సరైంది కాదన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

**వేలాది కుటుంబాలపై ప్రభావం**

మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల సమయంలో నెలకు రూ.10 వేల వేతనం చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని రాజారాం గుర్తుచేశారు. ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహణ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగిస్తే రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థులకు ఉదయం టిఫిన్ అందించే కార్యక్రమాన్ని కూడా మధ్యాహ్న భోజన కార్మికుల ద్వారానే నిర్వహించాలని సూచించారు. ఇందుకు అవసరమైన టిఫిన్ సామగ్రిని ప్రభుత్వం నేరుగా పాఠశాలలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

**కార్మికులతోనే నిర్వహణ కొనసాగించాలి**

రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి మధ్యాహ్న భోజన నిర్వహణను యథావిధిగా కార్మికులతోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నాయకులు కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి ఇచ్చిన హామీ మేరకు రూ.10 వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రెడ్డి మల్లక్క, గడ్డం హనుమక్క, జైనేని లక్ష్మి, కోట రాధా, రామగిరి వరలక్ష్మి, దుర్గం లక్ష్మి, తాండూర్ నాగమ్మ, దాసరి లక్ష్మి, జాడి సుశీల, దుర్గం నాగలక్ష్మి, ఊరడి సరిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ యూత్ రూ.5 వేల నగదు ఆర్థిక సహాయం

**జై భీమ్ యూత్ అధ్యక్షులు ఆకారం మహేందర్**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

సామాజిక సేవ చేయడంలో జై భీమ్ యూత్ యువతకు ఆదర్శం. జగదేవ పూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన గంధమల్ల నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్‌లోని బేగంపేట వెల్నెస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని ఇతరుల ద్వారా తెలుసుకున్న జై భీమ్ యూత్ సభ్యులు వెంటనే స్పందించి రూ.5 వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా జై భీమ్ యూత్ అధ్యక్షులు ఆకారం మహేందర్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే తమ లక్ష్యమన్నారు. కులమతాలకు అతీతంగా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ తమ వంతుగా ఆర్థిక సహాయం, ఇతర సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు.మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు.

## మీ సొంత డబ్బులతో విద్యార్థులకు భోజనాలు అందిస్తున్నారా..



**విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు నాణ్యతతో అందించాలి ఉపాధ్యాయులపై ఆగ్రహం..**
**బాలుర ఉన్నత పాఠశాలలో ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక తనిఖీ**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఫుడ్ కమిషన్ సభ్యులు స్థానిక విద్యాధికారి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మౌలిక వసతులు, హాజరు తదితర అంశాలను ఆయన పరిశీలించారు.తనిఖీ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, బోధనా విధానాలను పరిశీలించిన ఆయన.. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందాల్సిన సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయంపై కూడా ఆరా తీశారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న విద్యా వ్యవస్థలో నిర్లక్ష్యానికి ఏమాత్రం అవకాశం లేదని ఫుడ్ కమిషన్ ఛైర్మన్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తనిఖీ సందర్భంగా గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల నిర్వహణలో లోపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు అందేలా పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.ఆకస్మిక తనిఖీతో పాఠశాల సిబ్బందిలో ఒక్కసారిగా కలకలం రేగగా, ఇకపై విధుల్లో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టమైంది. ఈ కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ సభ్యులు , మండల విద్యాధికారి శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టీయూ మహాసభలను జయప్రదం చేయాలి



**కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు అవసరం**
**: కె. విశ్వనాథ్**

అగ్నిధార న్యూస్,(రామగుండం) :

ఈ నెల 22, 23 తేదీల్లో గోదావరిఖని అడ్డగుంటలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న ఐఎఫ్‌టీయూ 4వ తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథ్ పిలుపునిచ్చారు. బుధవారం జీఎల్‌బీకేయూ (ఐఎఫ్‌టీయూ) రామగుండం డివిజన్ కార్యదర్శి దాముక లచ్చన్న ఆధ్వర్యంలో జీడీకే-1 ఇంక్లైన్‌లో మహాసభల కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కె. విశ్వనాథ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరెల్లి కృష్ణ మాట్లాడుతూ.. కార్మిక వర్గం హక్కులను హరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.సింగరేణి యాజమాన్యం 2025-26 వార్షిక లాభాల వాటాను వెంటనే ప్రకటించి, కార్మికులకు 40 శాతం, కాంట్రాక్టు కార్మికులకు 20 శాతం చెల్లించాలని కోరారు. విజిలెన్స్ పేరుతో పెండింగ్‌లో ఉన్న కార్మిక కుటుంబాల పిల్లల ఉద్యోగాలను అడ్డుకోవద్దని, కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదుట నిరాహార దీక్ష చేస్తున్న వారికి వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్‌ల అమలుతో కార్మికులపై పనిభారం పెరిగి శ్రమదోపిడీ తీవ్రమవుతోందని నాయకులు ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, ఉపాధి హామీ వంటి హక్కులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలే ఏకైక మార్గమని పేర్కొన్నారు. భవిష్యత్ కార్మిక ఉద్యమ కార్యాచరణను రూపొందించేందుకు నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలకు సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మహాసభలకు ఆర్థిక, హార్దిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## లక్ష్మీపురంలో రైతులకు ఎల్.ఆర్.ఏ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం



అగ్నిధార న్యూస్ మంథని :

ల్యాండ్ మార్క్ రీజన్ అగ్రి (ఎల్.ఆర్.ఏ) ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బుధవారం లక్ష్మీపురం గ్రామంలో రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్.ఆర్.ఏ ప్రాజెక్ట్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్. రాజశేఖర్ మాట్లాడుతూ...పత్తి సాగులో అంతర పంటల ప్రాముఖ్యత, సహజ కషాయాల తయారీ, వినియోగం గురించి వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులు వేయాలని, 4ఆర్ పద్ధతులను పాటించాలని సూచించారు. పత్తి పంటలో 45 రోజుల వరకు ఎలాంటి పురుగు మందులు పిచికారీ చేయవద్దని, అత్యంత విషపూరితమైన పురుగు మందులను అసలు వాడవద్దని రైతులకు స్పష్టం చేశారు. అదే సమయంలో వ్యవసాయంతో పాటు ఆగ్రోఫారెస్ట్రీ ప్లాంటేషన్ చేపట్టాలని పిలుపునిచ్చారు. కూలీల ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పిస్తూ, పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో తప్పనిసరిగా పి.పి.ఇ కిట్ ధరించాలని, ఇంటి వద్దగానీ, చేను వద్దగానీ ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అలాగే కూలీల వివరాలను రికార్డు చేయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకు తోట సురేష్, ఫీల్డ్ ఆఫీసర్లు సి.హెచ్. మహేష్, ప్రశాంత్ రాజు తో పాటు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

అగ్నిధార న్యూస్ కమన్పూర్

కమాన్పూర్ మండల ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మండలంలోని లక్కి డిజిటల్ నందు మండల అధ్యక్షులు కొండి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. లిఈ కార్క్రమానికి ముఖ్య అతిథిగా కమాన్పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ, గుండారం సర్పంచ్ జంగిలి పోషాలు, కమాన్పూర్ ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్ హజరై లూయిస్ డాగూరే చిత్రపటానికి పూల మాలలు వేసి , అనంతరం మండల అధ్యక్షులు జెండా ఆవిష్కరించడం జరిగింది, అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్ తినిపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సలహాదారు వడ్లకొండ తిరుపతి,ఉప అధ్యక్షులు బర్ల సది ,ప్రధాన కార్యదర్శి దబ్బెట సంతోష్, కోశాధికారి జంగిలి పోచాలు, మాజీ అధ్యక్షులు , సందవేణి నాగరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్, పోల్దసారి రమేష్ , జూలపల్లి మాజీ ఎంపీటీసీ శంకర్,బిజెపి మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్, స్థానిక వార్డు మెంబర్ , అరుణ్ ,నవీన్ , కాంగ్రెస్ నాయకులు మహేష్, లాల్లు, ఫోటో గ్రాఫర్లు సతీష్,చందు, చింటూ, కుమార్ , అనిల్, నారాయణ, సుధాకర్,అజిత్, సాయి , శ్యామ్,రాజకుమార్, శేషి తదితరులు పాల్గొన్నారు

## గండీడ్ మండలంలో మొదటిరోజు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం విజయవంతం



అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ అకాడమిక్ విద్య సంవత్సరం స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ ప్రారంభం లో మండల విద్యాధికారి రుద్రారం జనార్ధన్ మాట్లాడుతు విద్యార్థులకు చదవడం రాయడం మరియు చతుర్విధ ప్రక్రియలు వచ్చే విధంగా బోధించాలని మరియు ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా అన్ని అంశాలు అమలు చేయాలని రెమిడియన్ తరగతులు ప్రతి రోజు గంట సమయం నిర్వహించాలని మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో వెన్నచెడ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి బాబు, గండీడ్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుపతమ్మ, ఆర్.పి లు శ్రీనివాస్,వాసంతి, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కిషన్, లక్ష్మణ్, శ్రీనివాస్, అంగడి అరుణదేవి, మంజుల,భారతి, టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, టి పి ఆర్ టి యు మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, సిపిఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, టి జి యు ఎస్ అధ్యక్షులు రవీందర్ నాయక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఓటరు సవరణ కార్యక్రమం తలతిక్కగా ఉంది

**డబుల్ ఓట్లు తొలగింపు, ఆధార్ అనుసంధానానికి ఇంత తతంగం అవసరం లేదు**
**: జేవీ రాజు**

అగ్నిధార న్యూస్,(రామగుండం):



ఓటరు జాబితా సవరణ పేరుతో చేపడుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమం గందరగోళంగా, ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని న్యూ ఇండియా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జేవీ రాజు విమర్శించారు. డబుల్ ఓట్లను తొలగించేందుకు, ఆధార్‌ను అనుసంధానం చేసేందుకు ఇంత పెద్ద ప్రక్రియ చేపట్టాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఓటర్ల వివరాలను సులభంగా పరిశీలించి, నకిలీ లేదా డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించే అవకాశం ఉందన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, సరళమైన విధానంలో ఓటరు సవరణ ప్రక్రియ చేపట్టాలని జేవీ రాజు డిమాండ్ చేశారు.

గురువారం 20 ఆగస్టు 2026
అగ్నిధార

# ఎకరం సాధ్యమేనా

**హైదరాబాద్ :** 2014 ఎన్నికలకు ముందు అప్పటి టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన హామీలలో దళితులకు 3 ఎకరాల భూమి హామీ ఒకటి. అయితే, ఇది పూర్తి స్థాయిలో అమలు కాలేదు. దీంతో, కాంగ్రెస్, బీజేపీలు ఆ విషయంపై కేసీఆర్ ను నిలదీశాయి. అయితే, తాము దళితులందరికీ 3 ఎకరాల స్థలం ఇస్తామని చెప్పలేదని, స్థలం లభ్యతను బట్టి ఇస్తామని కేసీఆర్ మాట దాటేశారు. రాష్ట్రంలో స్థలాలు సరిపడినన్ని లేవు కాబట్టి ఆ పథకం పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నది గులాబీ పార్టీ నేతల వాదన. కట్ చేస్తే?తాజాగా తన తండ్రి తరహాలోనే తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు.తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించిన వైనం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సీఎం రేవంత్ రెడ్డికి భూమి అంటే వ్యాపార లావాదేవీలే అని, కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి అంటే పంచప్రాణాలని కవిత అన్నారు. పేదల అసైండ్ భూములనే ప్రభుత్వం లాక్కొని ప్రాజెక్టులకు ఇస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి 'మేకవన్నె పులి' అని, చెప్పేది సామాజిక న్యాయం అయితే, చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. రేవంత్ రెడ్డి సోదరులు, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ, రాక్షస పాలనతో ప్రజలు విసిగిపోయారని ఆమె ఆరోపించారు.సుమారు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను ఈ ప్రభుత్వం లాక్కుందని, సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం పేదల అసైన్డ్ భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అయితే, కవిత ఇచ్చిన హామీ ప్రాక్టికల్ గా అమలు చేయడం సాధ్యం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భూ పంపిణీ హామీ విషయంలో కేసీఆర్ చేసిన పొరపాటే కవిత చేస్తున్నారా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.



**భూ లక్ష్మి' పథకం**

తెలంగాణ రాజకీయ వేదికపై మరోసారి అత్యంత సున్నితమైన, ప్రభావవంతమైన భూమి అంశం తెరపైకి వచ్చింది. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత ప్రకటించిన 'భూ లక్ష్మి' పథకం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త రచ్చకు తెరలేపింది. ప్రతీ పేద కుటుంబానికి ఎకరం భూమిని పంచుతామని, పార్టీ మేనిఫెస్టోలో కూడా పొందుపరుస్తామని కవిత చేసిన ప్రతిపాదన కేవలం ఒక సంక్షేమ హామీ మాత్రమే కాదు.. అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌లను ఒకేసారి ఆత్మరక్షణలోకి నెట్టే పక్కా వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడగా విశ్లేషకులు భావిస్తున్నారు.తెలంగాణ ఉద్యమ కాలం నుంచి రాష్ట్ర అవతరణ తొలి నాళ్ల వరకు దళితులకు మూడెకరాల భూమి నినాదం కేసీఆర్ రాజకీయ ప్రస్థానంలో కీలక పాత్ర పోషించింది. అయితే, అధికారంలోకి వచ్చాక భూముల లభ్యత లేకపోవడం, మార్కెట్ ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వం కొనుగోలు చేయలేక ఆ పథకాన్ని ఆదిలోనే అటకెక్కించింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు కేవలం రెండు వేల ఎకరాల పంపిణీతోనే ఆ స్కీమ్ ముగిసిపోయింది. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే, జాతీయ రాజకీయాల్లో ఎంట్రీ ఇచ్చే క్రమంలో కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కుటుంబానికి రూ. 10 లక్షల పూర్తి సబ్సిడీ ఇచ్చే 'దళితబంధు'ను తెరపైకి తెచ్చారని విమర్శలు ఉన్నాయి. అయితే ఆ పథకం బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తిని రగిలించడమే కాకుండా, స్థానిక ప్రజాప్రతినిధుల కమిషన్ల దందా ఆరోపణలతో బీఆర్ఎస్‌కు రాజకీయంగా భారీ నష్టాన్నే మిగిల్చింది.గత చేదు అనుభవాలను, వైఫల్యాలను సరిగ్గా అంచనా వేసిన కవిత.. ఈసారి సోషల్ జస్టిస్ పేరిట రీ-డిస్ట్రిబ్యూషన్ అజెండాను చేతుల్లోకి తీసుకున్నారు. గతంలో తాము ఇప్పటికే ప్రకటించిన పాంచజన్యంలోని ఉచిత ప్రైవేటు విద్య, ఉచిత ప్రైవేటు వైద్యం హామీల సాధ్యాసాధ్యాలపై విపక్షాలు ప్రశ్నలు కురిపిస్తున్న వేళ, ఈ భూ లక్ష్మి బాంబు పేల్చడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది.గత పాలకులు చేతులెత్తేసిన అంశాన్ని తాము పక్కా అధ్యయనం, నిపుణులు, మేధావుల మేధోమథనం తర్వాతే మేనిఫెస్టోలో చేర్చామని ఆమె స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 60 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, భూదాన్ భూముల్లోనే లెక్కలేకుండా పోయిన దాదాపు లక్ష ఎకరాలను వెలికితీస్తే పేదలకు పంచడం అసాధ్యమేమీ కాదని ఆమె లెక్కలు చూపుతున్నారు. సీడ్ కంపెనీల బినామీ భూములు, అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకునే రాజకీయ సంకల్పం ఉంటే భూపంపిణీ సాధ్యమేనన్నది ఆమె వాదన.ఈ ప్రకటన ద్వారా కవిత ఒకే దెబ్బకు రెండు పిట్టలను కొట్టే ప్రయత్నం చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం చిత్తశుద్ధి లోపం వల్లే భూ పంపిణీ జరగలేదని చెప్పడం ద్వారా బీఆర్ఎస్ హయాం నాటి వైఫల్యాలను గుర్తుచేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే ఇస్తామని, కానీ చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడే ఈ భూపంపిణీని చేపట్టాలని డిమాండ్ చేయడం ద్వారా ప్రస్తుత పాలక పక్షాన్ని ఇరుకున పెట్టడం కవిత లక్ష్యంగా కనిపిస్తోంది. పేదల భూములను ప్రాజెక్టులు లేదా ఇతర అవసరాల పేరుతో లాక్కుంటే సహించేది లేదని హెచ్చరించడం ద్వారా గ్రామీణ, పేద వర్గాలకు బలమైన భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.రాష్ట్రంలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్న ప్రస్తుత తరుణంలో, ఎకరం భూమి హామీ క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతుందనేది పాలనాపరంగా పెద్ద సవాలే. కానీ, రాజకీయంగా మాత్రం ఇది కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఇబ్బందికరమైన పరిణామమే. పేదరిక నిర్మూలన, సామాజిక

# సంక్షేమ పథకాలు చుట్టూ దుమారం

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి సంక్షేమ పథకాల చుట్టూ తీవ్ర దుమారం రేగుతోంది. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం అమలవుతున్న ప్రతిష్టాత్మక కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్ర చేస్తోందంటూ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఊరూరా కాంగ్రెస్ నేతలను నిలదీయాలని, లబ్ధిదారుల పక్షాన నిలబడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.ఈ పథకాలపై ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులే తాజా రాజకీయ వివాదానికి ప్రధాన ఆజ్యం పోశాయి. 2014 నుంచి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుకు సంబంధించి జారీ చేసిన 8 జీవోలకు అసెంబ్లీ చట్టబద్ధత లేదంటూ ఒక న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం, ఆ జీవోలపై స్టే విధిస్తూ చెల్లింపులను నిలిపివేయాలని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం తరపున సకాలంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడం వల్లే కోర్టు స్టే ఇచ్చిందని, కోర్టు వ్యవహారాన్ని సాకుగా చూపి రూ. 1,00,116 ఆర్థిక సాయం అందించే పథకాలను పూర్తిగా ఎత్తివేసే ఆలోచనలో కాంగ్రెస్ ఉందని బీఆర్ఎస్ నేతలు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితరులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు.ఈ వివాదం ఇప్పటికిప్పుడు



పుట్టుకొచ్చింది కాదు. ఇందుకు పలు కీలక అంశాలు కారణమవుతున్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ కల్యాణ లక్ష్మి సాయంతో పాటు 'తులం బంగారం' ఇస్తామని హామీ ఇచ్చింది. అయితే అధికారంలోకి వచ్చాక నిబంధనల రూపకల్పన, ఖజానాపై పడే అదనపు భారం తదితర కారణాలతో ఈ హామీ పూర్తిస్థాయిలో పట్టాలెక్కకపోవడం ప్రతిపక్షానికి రాజకీయ అస్త్రంగా మారింది. బోగస్ లబ్ధిదారులను ఏరివేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలనలు చేపట్టడం వల్ల వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో పడి చెల్లింపుల్లో జాప్యం జరిగింది. దీనిని బీఆర్ఎస్ పథకం నిలిపివేతగా ప్రచారం చేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి బ్రాండ్‌గా నిలిచిన కేసీఆర్ కిట్, రైతుబీమా, కల్యాణ లక్ష్మి వంటి పథకాలను ప్రస్తుత ప్రభుత్వం క్రమంగా పక్కన పెడుతోందనే రాజకీయ విమర్శను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే వ్యూహాన్ని గులాబీ పార్టీ అమలు చేస్తోంది.క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలిస్తే, ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకాన్ని రద్దు చేస్తున్నట్లు ఎక్కడా అధికారికంగా ప్రకటించలేదు. వార్షిక బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ద్వారా ఈ పథకాలకు నిధుల కేటాయింపులు కూడా కొనసాగుతున్నాయి.హైకోర్టు స్టే వ్యవహారంలోనూ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ నేతలు కొట్టిపారేస్తున్నారు. న్యాయపరమైన చిక్కులను అధిగమించడానికి త్వరలోనే పటిష్టమైన కౌంటర్ దాఖలు చేసి, అవసరమైతే చట్టసభ ఆమోదంతో పథకానికి రక్షణ కల్పిస్తామని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. సంక్షేమాన్ని తాము మరింత పారదర్శకంగా అమలు చేయాలని చూస్తుంటే, బీఆర్ఎస్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది.తెలంగాణలో మహిళా ఓటు బ్యాంకు అత్యంత కీలకం కావడంతో, కల్యాణ లక్ష్మి వంటి పథకంపై జరుగుతున్న ఈ యుద్ధం కేవలం సంక్షేమానికి సంబంధించినది మాత్రమే కాదు.. పూర్తిస్థాయి రాజకీయ

## పోలీస్ ఉద్యోగ నియామకాల్లో అన్యాయాన్ని నిరసిస్తూ బంద్

**ఆదివాసీల బంద్ విజయవంతం**

**1/70 చట్టం, జీవో నెం.3 పునరుద్ధరించాలి ? 75 శాతం రిజర్వేషన్ కల్పించాలి**

**తాండూర్:** పోలీస్ ఉద్యోగ నియామకాల్లో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ, రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసం ఆదివాసీ సంఘాలు, తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఇచ్చిన బంద్ పిలుపు మేరకు బుధవారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. బంద్ ప్రభావంతో మండలంలో సాధారణ జనజీవనం స్తంభించింది. వర్తక, వాణిజ్య సంస్థలు, వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి.ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాలు, తుడుందెబ్బ నాయకులు బంద్‌ను పర్యవేక్షించారు. అనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తాండూర్ మండల అధ్యక్షుడు యపాల సమ్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మణికుమార్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కుర్సెంగ బాపురావు మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగ నియామకాల్లో స్థానిక ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ప్రస్తుతం విడుదలైన నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంత అభ్యర్థులకు తగిన ప్రాధాన్యత లేకుండా సాధారణ విధానంలో నియామకాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వేలాది మంది ఆదివాసీ యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. విద్య, ఆర్థిక, ఉపాధి రంగాల్లో ఇప్పటికే అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ఆదివాసీ యువతకు ఉన్న ప్రత్యేక అవకాశాలను తొలగించడం



సరికాదన్నారు.ఆదివాసీ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో గతంలో అమలులో ఉన్న 1/70 చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, గిరిజనుల రక్షణకు సంబంధించిన జీవో నెం.3ను పునరుద్ధరించాలని, ఏజెన్సీ ప్రాంత యువతకు 75 శాతం ప్రత్యేక రిజర్వేషన్‌ను పునరుద్ధరించాలని కోరారు.తమ డిమాండ్ల సాధన కోసం తుడుందెబ్బ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌కు సహకరించిన వ్యాపారులు, ప్రజలు, విద్యాసంస్థల నిర్వాహకులు, యువతకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అరికిల శంకర్, మండల గౌరవ అధ్యక్షుడు అల్లకొండ భీమయ్య, మండల ప్రధాన కార్యదర్శి బుర్స ప్రవీణ్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పసుల ధర్మయ్య, మండల నాయకులు మండిగ చిన్నయ్య,

## ఆర్థిక చేయూత ఫౌండేషన్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట**

జిల్లా ఆర్థిక చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన గంధమల్ల నాగరాజు కుటుంబానికి ఏసిఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు.దౌలాపూర్ గ్రామం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో నాగరాజు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఏసిఎఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు మానవతా దృక్పథంతో స్పందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు క పోయిల రమేష్, దుబ్బాసి రమేష్ పాలుగొని వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం, ఆర్థికంగా చేయూత అందించడం తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నాగరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వైద్య చికిత్సకు అవసరమైన సహాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. నాగరాజు కుటుంబ సభ్యులు ఏసిఎఫ్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వారితోపాటు చింతల రమేష్ బర్మా స్వామి, తుడుం సుదర్శన్, గంధమల్ల శివదాసు, తదితరులు ఉన్నారు.

## దౌలాపూర్ లో సంపూర్ణ మద్యపాన నిషేధం



**గ్రామం మారాలి అంటే ముందు మన ఆలోచన మారాలి**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

జగదేవపూర్ గ్రామాల్లో యువత చెడిపోకుండా కుటుంబాలు సంతోషంగా ఉండేందుకు ప్రజలంతా ఏకతాటిపైకి ముందుకు వచ్చి, గ్రామంలో మద్యపాన నిషేధానికి నడుం బిగించారు.జగదేవపూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ కుకునూరీ కృష్ణ, ఉప సర్పంచ్ రామచంద్రం పాలకవర్గం గ్రామ పెద్దల సమక్షంలో గ్రామస్తులు అంత కలిసి గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని విధిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ నిర్ణయానికి గ్రామస్తులంతా పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుకునూరీ కృష్ణ, ఉప సర్పంచ్ రామచంద్రం, గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో మద్యపానం విక్రయాల వల్ల ఎన్నో కుటుంబాలు తాగుడుకు బానిసాగ మారి చిన్న భిన్నం అవుతున్నాయని అన్నారు. ప్రజలంతా ఏకతాటిపైకి ముందుకు వచ్చి గ్రామంలో మద్యపాన నిషేధానికి నడుము బిగించడం జరిగిందని పేర్కొన్నారు. అందరు బాగుంటేనే గ్రామం బాగుంటుందని తెలిపారు.ఈ తీర్మానం ప్రకారం గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మినాచో వారికి రూ. 25 వేల జరిమానా విధిస్తామని అన్నారు.అదేవిధంగా మద్యం విక్రయించే వారి గురించి లేదా తాగే వారి గురించి సమాచారం అందించిన వారికి రూ.20,000 నజరానా కూడా అందజేస్తామని ప్రకటించారు. మద్యం అమ్మిన వారి స్థలంలో మద్యపానం తాగుతూ దొరికిన వారికి రూ.10 వేల జరిమానా విధిస్తామని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా, మద్యరహితంగా మార్చాలనే లక్ష్యంతో తీసుకున్న ఈ నిర్ణయం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ తీసుకున్న నిర్ణయానికి సహకరించాలని జగదేవపూర్ సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి ఏఎస్ఐ సుభాష్ కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం గ్రామస్తులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కమలంలో భారీ పెరుగుతున్న ఆశవాహులు11

**హైదరాబాద్ :** గతేడాది ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్య విజయాలు నమోదు చేసి అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌లకు గట్టి ఝలక్ ఇచ్చిన భారతీయ జనతా పార్టీ.. రాబోయే ఎమ్మెల్సీ పోరుకు సిద్ధమవుతోంది. నల్గొండ?వరంగల్?ఖమ్మం, మహబూబ్‌నగర్?రంగారెడ్డి?హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గాల్లో పట్టు నిలుపుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం పావులు కదుపుతోంది. అయితే ఎన్నికల వ్యూహాల కంటే ముందే పార్టీలో టికెట్ల లొల్లి, అంతర్గత కుమ్ములాటలు తెరపైకి రావడం కాషాయ శిబిరంలో కాకరేపుతోంది.గత ఏడాది కరీంనగర్ మెదక్ నిజామాబాద్?ఆదిలాబాద్ పట్టభద్రుల స్థానం నుంచి చింతపండు అంజిరెడ్డి, అలాగే మెదక్?కరీంనగర్?ఆదిలాబాద్?నిజామాబాద్ ఉపాధ్యాయ స్థానం నుంచి ఎం. కొమరయ్య ఘన విజయం సాధించి పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. అయితే, ఆ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నుంచే మొదలైన అంతర్గత అసంతృప్తి ఇప్పుడు తాజా ఎమ్మెల్సీ పోరులో మరింత తీవ్రరూపం దాలుస్తోంది. పార్టీలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్లకు ప్రాధాన్యమివ్వాలా లేక ఇతర పార్టీల నుంచి వచ్చిన తాజా నేతలకు అవకాశం కల్పించాలా? స్థానిక నేతలకు ఇవ్వాలా లేక బయటి వ్యక్తులను రంగంలోకి దించాలా? అన్న రెండు ప్రధాన ప్రశ్నలు నాయకత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.మహబూబ్‌నగర్?రంగారెడ్డి?హైదరాబాద్ స్థానం బీజేపీకి ప్రతిష్టాత్మకంగా మారింది. దాదాపు ఆరు లక్షల మంది ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో అగ్రవర్ణాలు, పట్టణ విద్యావంతులే బీజేపీకి ప్రధాన బలం. ప్రస్తుతం ఇక్కడ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కుమార్తె సురభి వాణీదేవి 2021లో బీఆర్ఎస్ నుంచి గెలిచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ స్థానాన్ని గతంలో అంటే 2015లో నాటి బీఆర్ఎస్ హవాలోనూ గెలుచుకున్న ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు.. ఆ తర్వాతి ఎన్నికల్లో వాణీదేవి చేతిలో స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు.ఈసారి ఇక్కడి నుంచి పీవీ నరసింహారావు మనవడు, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ బరిలోకి దిగాలని భావిస్తున్నారు. అమెరికాలో పీజీ ఇంజనీరింగ్ చదివిన విద్యావంతుడిగా, పార్టీ సంస్థాగత బలోపేతానికి పనిచేసిన నాయకుడిగా ఆయన తన వాదనను బలంగా వినిపిస్తున్నారు. మరోవైపు పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, న్యాయవాది ఎస్. మల్లా రెడ్డి కూడా ఎప్పటినుంచో పార్టీని నమ్ముకున్న విధేయుడిగా తనకు అవకాశం ఇవ్వాలని పట్టుబడుతున్నారు. అయితే, సమీకరణాలు మారితే స్వయంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావే మళ్లీ బరిలోకి దిగే అవకాశాలున్నాయని లేదా అనూహ్యంగా మరొకరి పేరు తెరపైకి వచ్చినా ఆశ్చర్యం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.నల్గొండ?వరంగల్?ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గంలోనూ టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొంది. సీనియర్ నాయకులు ఎస్. ప్రకాశ్ రెడ్డి, జి. మనోహర్ రెడ్డి, జి. ప్రేమేందర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు టికెట్ రేసులో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com